
# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 12 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 315/ పేజీలు : 8 / వెల : రూ.5/-

పాపం..తాకట్టుపెట్టిన బంగారం చీప్‌గా వస్తోందని వేలంలో కొన్నాడు..



## మోహన్‌బాబు, విష్ణుకు
# హైకోర్టులో ఊరట

- రాచకొండ పోలీసులు ఇచ్చిన నోటీసులపై హైకోర్టు స్టే ఇచ్చింది
- మంచు మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పహడీషరీఫ్ పోలీసులు
- పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ మోహన్‌బాబు, విష్ణు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు
- మోహన్‌బాబు అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరారు
- ఎలాంటి ఆధారాలు లేకుండా పోలీసులు నోటీసులిచ్చారు
- రక్షణ కల్పించాలని ఈనెల 9న కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినా పరిగణనలోకి తీసుకోలేదు
- జర్నలిస్టుపై దాడి చేసినందుకు మోహన్ బాబుపై మరో క్రిమినల్ కేసు నమోదు చేశాం
- నోటీసులు అందుకున్న మంచు మనోజ్ ఈరోజు విచారణకు హాజరయ్యాడు
- మోహన్‌బాబు ఇంటి వద్ద పోలీసు గస్తీ ఏర్పాటు చేయాడు..
- తదుపరి విచారణ వరకు పరిస్థితిని పర్యవేక్షించాలని న్యాయస్థానం ఆదేశించింది
- రాచకొండ పోలీసులు జారీ చేసిన నోటీసులపై స్టే ఇచ్చింది
- ఒళ్ళు నొప్పులు, ఆందోళన వంటి కారణాలతో ఆయన ఆస్పత్రిలో చేరారని పేర్కొంది

2

### వాట్సప్ ద్వారా 153 పౌరసేవలు అందించేలా...
# కార్యాచరణ సిద్ధం..!

## జనన మరణాల ధ్రువ పత్రాల జారీకి పాటిస్తున్న విధానంపై సమీక్షించాలి

- విధానాలను సగం నుంచి డిజిటలైజ్ చేయటమే కాకుండా పూర్తిగా వాటి ప్రాసెస్‌ను రీ-ఇంజినీరింగ్ చేయాలి
- ప్రస్తుతం ప్రపంచంలో యూఏఈ మాత్రమే ఒకే ప్లాట్ ఫాంపై పౌర సేవలు అందిస్తోంది : : మంత్రి లోకేశ్

**అమరావతి:** వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించే అంశంపై కలెక్టర్ల సదస్సులో మంత్రి నారా లోకేశ్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇక నుంచి వెబ్‌సైట్ ద్వారా ప్రభుత్వ సమాచారం అంతా వచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జనన మరణాల ధ్రువ పత్రాల జారీకి పాటిస్తున్న విధానంపై సమీక్షించాలన్నారు. విద్యాశాఖలో ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ ఎకౌంట్ రిజిస్ట్రీ(అపార్) ఐడీ జారీ సమయంలో ఎదురైన ఇబ్బందులను ప్రస్తుతం మార్పు చేసి సరి చేస్తున్నట్లు తెలిపారు. విధానాలను



సగం నుంచి డిజిటలైజ్ చేయటమే కాకుండా పూర్తిగా వాటి ప్రాసెస్‌ను రీ-ఇంజినీరింగ్ చేయాల్సి ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలో యూఏఈ మాత్రమే ఒకే ప్లాట్ ఫాంపై పౌర సేవలు అందిస్తోందన్నారు. ప్రభుత్వ సమాచారం ఒకే చోట ఉండేలా https://www.ap.gov.in/#/ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని వెల్లడించారు. 153 పౌర సేవలు వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు.

## మంచు విష్ణులో.. కనిపించని పశ్చాత్తాపం..

2

దాడి ఘటన పై మీడియాకు ఉచిత సలహా..

మంచు కుటుంబంలో వివాదం అనేక మలుపులు తిరుగుతుంది. ఇప్పటికే మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ పరస్పర ఆరోపణలు చేశారు. ఇప్పటికే మీడియాపై దాడి ఘటనపై మంచు విష్ణు సంచలన వ్యాఖ్యలు చేశారు. మీడియాపై దాడి ఘటనను ఇంకా సెన్సేషన్ చేయెద్దని.. క్షణికావేశంలో జరిగిన దాడి అని అన్నారు.

### భోగాపురం విమానాశ్రయం
# 2026 జూన్ కల్లా సిద్ధం

కేంద్రమంత్రి రామ్మోహన్

- శంషాబాద్ ఎయిర్‌పోర్టు వెనుక ఏపీ సీఎం చంద్రబాబు కృషి ఉంది
- అప్పట్లో 5 వేల ఎకరాల భూసేకరణ అంటే సామాన్యమైన విషయం కాదు
- గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల కాన్సెప్ట్ వెనక చంద్రబాబు ఉన్నారు..
- దేశంలో ఐటీ విప్లవం వెనక ఆయన కృషి ఉంది
- ఇప్పటికీ దేశాభివృద్ధికి ఐటీ చోదకశక్తి అని చంద్రబాబు నమ్ముతారు
- విమానాశ్రయాల నిర్వహణలో అత్యున్నత సాంకేతికతను వాడుతున్నారు
- దేశంలోని 24 విమానాశ్రయాల్లో డిజియాత్ర టెక్నాలజీ వాడుతున్నాం
- డేటా అనలటిక్స్ వాడి సేవలు మరింత మెరుగ్గా అందిస్తాం
- విమానాశ్రయం అంటే కేవలం రవాణా సౌకర్యం కాదు. అది ఉపాధి మార్గం..
- నరేంద్ర మోదీ నాయకత్వంలో విమానయాన మంత్రిత్వ శాఖ వేగంగా అభివృద్ధి
- ప్రపంచం అంతా భారతదేశం వైపు చూస్తోంది..
- మరో ఐదేళ్లలో 50 విమానాశ్రయాలు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం
- ఎయిర్ పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభించడం ఒక మైలు రాయి
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

2 లో

**హైదరాబాద్:** శంషాబాద్ ఎయిర్‌పోర్టు వెనుక ఏపీ సీఎం చంద్రబాబు కృషి ఉందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అప్పట్లో 5 వేల ఎకరాల భూసేకరణ అంటే సామాన్యమైన విషయం కాదని చెప్పారు. శంషాబాద్ నోవాటెల్‌లో ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల కాన్సెప్ట్ వెనక చంద్రబాబు ఉన్నారన్నారు. దేశంలో ఐటీ విప్లవం వెనక





## డైవర్షన్ పాలిటిక్స్..
## డిప్యూటీ సీఎం ఆ షిప్ దగ్గరకు
# ఎందుకు వెళ్లలేదు..

జగన్ సంచలన వ్యాఖ్యలు

సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక ప్రతీ నెల ఒక అంశం తీసుకొచ్చి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. ఆర్థిక మంత్రి పయ్యావుల సొంత వియ్యంకుడు రేషన్ బియ్యాన్ని ఎగుమతి చేస్తున్న ఆ షిప్ దగ్గరకు మాత్రం డిప్యూటీ సీఎం వెళ్లలేదని జగన్ అన్నారు. ఆరు నెలలుగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన జరుగుతోందని.. చెక్‌పోస్టులు దాటి బియ్యం కాకినాడ పోర్టు వరకు ఎలా వస్తున్నాయని జగన్ ప్రశ్నించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులతో సమావేశమైన వైఎస్ జగన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధాలు, మోసాలపట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని జగన్ చెప్పారు.. ప్రతీ నెలా ఒక్కో అంశాన్ని పట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.. అంతే కాకుండా ప్రతీ రోజూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ మండిపడ్డారు.. చంద్రబాబు వచ్చిన తర్వాత బాదుడే బాదుడు మొదలైందంటూ తీవ్ర


## లోకేశ్ కృషి వల్లే విశాఖలో గూగుల్ ఏర్పాటుకు
# ఎంవోయూ

ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడారు. సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమన్నారు. ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని చెప్పారు. "ప్రభుత్వ విధానాల చర్చకు కలెక్టర్ల సదస్సు ఉపయోగపడుతుంది.

- ప్రభుత్వ విధానాల చర్చకు కలెక్టర్ల సదస్సు ఉపయోగపడుతుంది
- ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావు
- నిరంతరం ప్రయత్నిస్తుంటేనే రిజల్ట్స్ వస్తాయి
- విశాఖలో గూగుల్ కంపెనీ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరింది
- మంత్రి లోకేశ్ కృషి వల్లే ఇది సాధ్యమైంది
- గూగుల్‌తో ఎంవోయూ వల్ల విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుంది
- హార్డ్ వర్క్ ముఖ్యం కాదు.. స్మార్ట్ వర్క్ కావాలి
- గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులనూ దారి మళ్లించారు
- నూతనంగా 20 విధానాలు తీసుకొచ్చాం...
- 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నాం
- అమరావతి కోసం ఇప్పటికే రూ.31 వేల కోట్లు సేకరించాం
- 2027 లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని నిర్ణయించాం
- మూడు నెలలకు కలిపి ఒకేసారి పింఛన్ ఇచ్చేలా విధానం తెచ్చాం
- దేశంలో ఎక్కువ పింఛన్ ఇచ్చే రాష్ట్రం ఏపీనే...
- ఇతర రాష్ట్రాల్లో మనం ఇస్తున్న పింఛన్‌లో సగం కూడా ఇవ్వడంలేదు
- దీపం-2 కింద ఇప్పటికే 40 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం
- వచ్చే ఏడాది స్కూళ్ల ప్రారంభం నాటికి టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం
- 60 శాతానికి పైగా భూసమస్యల ఫిర్యాదులు వస్తున్నాయి
- రెవెన్యూ సదస్సులను నామమాత్రంగా నిర్వహిస్తే కుదరదు
- 90 శాతం సమస్యలు ఐదారు శాఖల్లోనే ఉన్నాయి
- సంక్రాంతి నాటికి ఆర్‌అండ్‌బీ రోడ్లపై గుంతలు ఉండకూడదు
- వచ్చే 20 ఏళ్లలో 15 శాతం వృద్ధి రావాలి : ఏపీ సీఎం చంద్రబాబు
- రాళ్లు, రప్పల మధ్య నగరాన్ని చూడగలిగిన దార్శనికుడు సీఎం చంద్రబాబు
- ప్రజలు తమను విశ్వసించి భారీ విజయం కట్టబెట్టారు..
- ప్రజలు తమ నుంచి చాలా ఆశిస్తున్నారు..
- ప్రజలకు ఉపయోగపడే పాలసీలు మేం చేయగలం
- విధానాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులదే..
- గత ప్రభుత్వం అధికారులను చాలా ఇబ్బంది పెట్టింది
- రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల అప్పు ఉంది
- జీతాలు ఇవ్వలేని స్థాయికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారింది
- అభివృద్ధికి అధికారుల సహకారం కావాలి
- కాకినాడలో 3 చెక్‌పోస్టులు ఉన్నా స్మగ్లింగ్ జరుగుతోంది
- ఐఏఎస్, ఐపీఎస్‌లు వ్యవస్థను బలోపేతం చేయాలి : డిప్యూటీ సీఎం పవన్

2 లో

## ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయి
సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వం
ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష





**అమరావతి:** ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడారు. సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమన్నారు. ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని చెప్పారు. "ప్రభుత్వ విధానాల చర్చకు కలెక్టర్ల సదస్సు ఉపయోగపడుతుంది. ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావు. నిరంతరం ప్రయత్నిస్తుంటేనే రిజల్ట్స్ వస్తాయి. విశాఖలో గూగుల్ కంపెనీ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరింది. మంత్రి లోకేశ్ కృషి వల్లే ఇది సాధ్యమైంది. గూగుల్‌తో ఎంవోయూ వల్ల విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుంది. హార్డ్ వర్క్ ముఖ్యం కాదు.. స్మార్ట్ వర్క్ కావాలి. గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులనూ దారి మళ్లించారు. నూతనంగా 20 విధానాలు తీసుకొచ్చాం. 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నాం. అమరావతి కోసం ఇప్పటికే రూ.31 వేల కోట్లు సేకరించాం. 2027 లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని నిర్ణయించాం. మూడు నెలలకు కలిపి ఒకేసారి పింఛన్ ఇచ్చేలా విధానం తెచ్చాం. దేశంలో ఎక్కువ పింఛన్ ఇచ్చే రాష్ట్రం ఏపీనే. ఇతర రాష్ట్రాల్లో మనం ఇస్తున్న పింఛన్‌లో సగం కూడా ఇవ్వడంలేదు. దీపం-2 కింద ఇప్పటికే 40 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. వచ్చే ఏడాది స్కూళ్ల ప్రారంభం నాటికి టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. 60 శాతానికి పైగా భూసమస్యల ఫిర్యాదులు వస్తున్నాయి. రెవెన్యూ సదస్సులను నామమాత్రంగా నిర్వహిస్తే కుదరదు. 90 శాతం సమస్యలు ఐదారు శాఖల్లోనే ఉన్నాయి. సంక్రాంతి నాటికి ఆర్‌అండ్‌బీ రోడ్లపై గుంతలు ఉండకూడదు. వచ్చే 20 ఏళ్లలో 15 శాతం వృద్ధి రావాలి" అని చంద్రబాబు తెలిపారు. రాళ్లు, రప్పల మధ్య నగరాన్ని చూడగలిగిన దార్శనికుడు సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజలు తమను విశ్వసించి భారీ విజయం కట్టబెట్టారని చెప్పారు. ప్రజలు తమ నుంచి చాలా ఆశిస్తున్నారని పేర్కొన్నారు. "ప్రజలకు ఉపయోగపడే పాలసీలు మేం చేయగలం. విధానాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాల్సిన

# మోహన్‌బాబు, విష్ణుకు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్:** సినీనటుడు మోహన్‌బాబు, విష్ణుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. రాచకొండ పోలీసులు ఇచ్చిన నోటీసులపై హైకోర్టు స్టే ఇచ్చింది. మంచు మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పహడీషరీఫ్ పోలీసులు.. కేసు ద్యాప్తులో భాగంగా బుధవారం ఉదయం 10.30గంటలకు విచారణకు హాజరు కావాలని మోహన్‌బాబు, విష్ణుకు నోటీసులు జారీ చేశారు. ఏడాది పాటు ఎలాంటి గొడవల్లో తలదూర్చనని లక్ష రూపాయల పూచీకత్తు ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ మోహన్‌బాబు, విష్ణు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. మంచు మనోజ్ బౌన్సర్లను తీసుకొచ్చి ఇంట్లో గొడవ చేస్తున్నారని మోహన్‌బాబు తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. "కుటుంబ విషయాలను మీడియాలో పెద్దదిగా చేసి చూపిస్తున్నారు. మోహన్‌బాబు అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరారు. ఎలాంటి ఆధారాలు లేకుండా పోలీసులు నోటీసులిచ్చారు. రక్షణ కల్పించాలని ఈనెల 9న కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినా పరిగణనలోకి తీసుకోలేదు. పోలీసులు ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలి" కోర్టును కోరారు. పరస్పర



ఫిర్యాదులపై నమోదైన కేసులు కాకుండా.. జర్నలిస్టుపై దాడి చేసినందుకు మోహన్‌బాబుపై మరో క్రిమినల్ కేసు నమోదు చేశామని ప్రభుత్వ న్యాయవాది (జీపీ) కోర్టుకు తెలిపారు. నోటీసులు అందుకున్న మంచు మనోజ్ ఈరోజు విచారణకు హాజరయ్యాడని పేర్కొన్నారు. మోహన్‌బాబు ఇంటి వద్ద పోలీసు గస్తీ ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది నగేష్ కోరగా.. గస్తీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని జీపీ తెలిపారు. ప్రతి రెండు గంటలకోసారి గస్తీ పోలీసులు మోహన్‌బాబు ఇంటి వద్దకు వెళ్లి వస్తున్నారని చెప్పారు. తదుపరి విచారణ వరకు పరిస్థితిని పర్యవేక్షించాలని న్యాయస్థానం ఆదేశించింది. వాదనలు విన్న ధర్మాసనం.. రాచకొండ పోలీసులు జారీ చేసిన నోటీసులపై స్టే ఇచ్చింది. రాచకొండ పోలీసుల ముందు విచారణకు హాజరయ్యేందుకు ఈనెల 24 వరకు మినహాయింపు ఇచ్చింది. మోహన్‌బాబు మంగళవారం రాత్రి గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలియజేస్తూ తాజాగా ఆస్పత్రి బృందం ఒక హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. ఒళ్లు నొప్పులు, ఆందోళన వంటి కారణాలతో ఆయన ఆస్పత్రిలో చేరారని పేర్కొంది. వైద్య పరీక్షల అనంతరం ఆయనకు కంటి దిగువభాగంలో గాయమైనట్లు గుర్తించింది. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.

## లోకేశ్ కృషి వల్లే విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ

**(మొదటిపేజి తరువాయి)** బాధ్యత అధికారులదే. గత ప్రభుత్వం అధికారులను చాలా ఇబ్బంది పెట్టింది. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల అప్పు ఉంది. జీతాలు ఇవ్వలేని స్థాయికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారింది. అభివృద్ధికి అధికారుల సహకారం కావాలి. కాకినాడలో 3 చెక్‌పోస్టులు ఉన్నా స్మగ్లింగ్ జరుగుతోంది. ఐఏఎస్, ఐపీఎస్‌లు వ్యవస్థను బలోపేతం చేయాలి. " అని పవన్ కల్యాణ్ చెప్పారు.

## భోగాపురం విమానాశ్రయం...
# 2026 జూన్ కల్లా సిద్ధం

**(మొదటిపేజి తరువాయి)** ఆయన కృషి ఉందని చెప్పారు. ఇప్పటికీ దేశాభివృద్ధికి ఐటీ చోదకశక్తి అని చంద్రబాబు నమ్ముతారని వ్యాఖ్యానించారు. విమానాశ్రయాల నిర్వహణలో అత్యున్నత సాంకేతికతను వాడుతున్నట్లు వివరించారు. సరికొత్త సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. "దేశంలోని 24 విమానాశ్రయాల్లో డిజియాత్ర టెక్నాలజీ వాడుతున్నాం. డేటా అనలటిక్స్ వాడి సేవలు మరింత మెరుగ్గా అందిస్తాం. విమానాశ్రయం అంటే కేవలం రవాణా సౌకర్యం కాదు. అది ఉపాధి మార్గం.. సాంస్కృతిక కేంద్రం కూడా. నరేంద్ర మోదీ నాయకత్వంలో విమానయాన మంత్రిత్వ శాఖ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచం అంతా భారతదేశం వైపు చూస్తోంది.వరంగల్, భోగాపురం ఎయిర్‌పోర్టులను పూర్తి చేయాల్సి ఉంది. భోగాపురం విమానాశ్రయం 2026 జూన్ కల్లా పూర్తవుతుంది. మరో ఐదేళ్లలో 50 విమానాశ్రయాలు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎయిర్ పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభించడం ఒక మైలు రాయి" అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్..
## డిప్యూటీ సీఎం ఆ షిప్ దగ్గరకు ఎందుకు వెళ్లలేదు..



**(మొదటిపేజి తరువాయి)** వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ఎప్పుడూ చూడని వ్యతిరేకత ఈ ప్రభుత్వం పట్ల కనిపిస్తోందని.. తమకున్న వ్యక్తిత్వం, విశ్వసనీయత వల్లే మళ్లీ అధికారంలోకి వస్తామంటూ జగన్ ధీమా వ్యక్తంచేశారు. బురద చల్లే వారితో ప్రస్తుతం యుద్ధం చేస్తున్నామని.. అబద్ధాలు చెప్పడం, దుష్ప్రచారం చేయడాన్ని ఒక పనిగా పెట్టుకున్నారంటూ జగన్ పేర్కొన్నారు.. దాన్నీ తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.. పార్టీలో ప్రతీ ఒక్కరికీ సోషల్ మీడియా ఖాతా ఉండాలని.. అన్యా యం జరిగితే దాని ద్వారా ప్రశ్నించాలంటూ వైసీపీ పార్టీ శ్రేణులకు జగన్ సూచనలు చేశారు.

## మంచు విష్ణులో కనిపించని పశ్చాత్తాపం..

### దాడి ఘటన పై మీడియాకు ఉచిత సలహా..

**మంచు కుటుంబంలో వివాదం అనేక మలుపులు తిరుగుతుంది. ఇప్పటికే మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ పరస్పర ఆరోపణలు చేశారు. ఇప్పటికే మీడియాపై దాడి ఘటనపై మంచు విష్ణు సంచలన వ్యాఖ్యలు చేశారు. మీడియాపై దాడి ఘటనను ఇంకా సెన్సేషన్ చేయెద్దని.. క్షణికావేశంలో జరిగిన దాడి అని అన్నారు.**




మోహన్ బాబు హెల్త్ అప్డేట్ విడుదల చేసిన తర్వాత మంచు విష్ణు తాజాగా ప్రెస్ మీట్ పెట్టారు. ఈ క్రమంలోనే మీడియాపై దాడి ఘటనను ఇంకా సెన్సేషన్ చెయ్యొద్దని క్షణికావేశంలో మాత్రమే ఆ ఘటన జరిగిందని అన్నారు. మీడియాతో విష్ణు మాట్లాడుతూ.. "మాది ఉమ్మడి కుటుంబం. మేము కలిసిమెలసి ఉంటామని అనుకున్నాను.. కానీ దురదృష్టవశాత్తూ ఇలా జరిగింది. మేము మళ్లీ తిరిగి కలుస్తామని ఆశిస్తున్నాను. మా నాన్న చేసిన తప్పు మమ్మల్ని అతిగా విపరీతంగా ప్రేమించడం. ప్రతీ కుటుంబంలోనూ ఇలాంటి గొడవలు ఉంటాయి. కాబట్టి, ఈ విషయాన్ని సెన్సేషన్ చేయ్యొద్దు. ప్రజలలో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకెళ్లడం కరెక్టే కానీ కొంతమంది హద్దులు మీరి వ్యవహరిస్తున్నారు. మీడియాపై దాడి అనేది కేవలం క్షణికావేశంలో జరిగింది. మా నాన్న ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదు. ఈ జరిగిన ఘర్షణలో నాన్నకు గాయాలయ్యాయి. కన్నప్ప సినిమా కోసం పోస్ట్ ప్రొడక్షన్ కోసం లాస్ ఏంజెల్స్ లో ఉన్నప్పుడు ఇంట్లో జరుగుతున్నాయని నాకు ఫోన్ వచ్చింది. అన్నీ అక్కడే వదిలేసి వచ్చేశాను. నిన్న ఉదయాన్నే వచ్చాను. ఏం జరుగుతుందో అర్థంకాలేదు. వినయ్ నాకు ఒక అన్న లాంటి వాడు. పోలీసులు మాకు నోటీసులు ముందు ఇవ్వక ముందు ప్రెస్ కు రిలీజ్ చేస్తున్నారు. కమిషనర్ ముందు హాజరవుతాను. నిన్న జరిగిన గొడవలో ఓ రిపోర్టర్ కు గాయాలయ్యాయి. అది దురదృష్టకరం. ఆయన ముందు నమస్కారం పెడుతూ ముందుకు వచ్చారు. కానీ ఆ హీట్ మూమెంట్ లో అలా జరిగింది. ఉద్దేశపూర్వకంగా మేము చేయలేదు " అని అంటూ తన తండ్రి తప్పేం లేదన్నట్లుగా మాట్లాడారు. మంచు విష్ణు మాటలపై జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి. నిన్న మీడియా ప్రతినిధులపై జరిగిన దాడిపై మీడియాకు క్షమాపణ చెప్పకుండానే వెళ్లిపోయారు. దీంతో విష్ణు తీరుపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మోహన్‌బాబు ఉన్మాదంతోనే దాడి చేశారని.. మైక్ తీసుకుని కసితీరా దాడి చేయడం చిన్న ఘటనా..? కవరేజ్‌కి వెళ్లిన మీడియాపై దాడి చేసి సమర్థించుకుంటారా..? అంటూ జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. మంచు మోహన్‌బాబు, విష్ణు తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మీడియా ప్రతినిధులపై దాడిని సెన్సేషన్ చెయ్యొద్దని విష్ణు ఉచిత సలహా ఇవ్వడంపై సీరియస్ అవుతున్నారు జర్నలిస్టులు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణం స్పందించి యాక్షన్ తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు.

## పాపం..తాకట్టుపెట్టిన బంగారం
# చీప్‌గా వస్తోందని వేలంలో కొన్నాడు..

**ఓ ప్రైవేట్ బ్యాంకులో ఘరానా మోసం బయటపడింది. ఓ వ్యక్తి లక్షలు పెట్టి బంగారం కొన్నాడు. ఆ తర్వాత బంగారం కట్ చేస్తే వెండి బయటపడింది. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో చోటుచేసుకుంది.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఓ ప్రైవేట్ బ్యాంకులో ఘరానా మోసం బయటపడింది. గత కొన్ని రోజులుగా బ్యాంకులను కేంద్రంగా చేసుకొని నకిలీ బంగారం



తాకట్టు పెట్టి లక్షల రూపాయలు కాజేసిన కేటుగాళ్ల బాగోతం ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే మణుగూరులో కూడా నకిలీ బంగారం తాకట్టు పెట్టి లక్షల రూపాయలు కాజేశారు కొందరు కేటుగాళ్లు. మణుగూరులోని ఫిన్‌కేర్ ఫైనాన్స్ కంపెనీకి చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు ఇటీవల బంగారు ఆభరణాలను వేలంపాటకు పెట్టింది. ఈ క్రమంలోనే వేములవాడకు చెందిన శివకుమార్ అనే వ్యక్తి ఆన్లైన్ వేలంపాటలో ఆ ఆభరణాలను రూ.12 లక్షల 80 వేలకు దక్కించుకున్నాడు. అందుకు సంబంధించి డబ్బులు కూడా చెల్లించి ఆభరణాలను తీసుకెళ్లిన శివకుమార్ వాటిని కట్ చేయగా అసలు విషయం బయటపడింది. పైన బంగారు పూతతో లోపల వెండితో చేసిన ఆభరణాలుగా గుర్తించిన శివకుమార్ వెంటనే ఆ వాటిని తీసుకొని మణుగూరులోని బ్యాంకు సిబ్బందిని కలిశాడు, ఇదేంటని నిలదీశాడు. ఆభరణాలను చూపించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. వాటితో మాకు తమకు సంబంధం లేదని అది ముందే చూసుకోవాలంటూ బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. మణుగూరులోని ఫిన్‌కేర్ బ్యాంకులో 12 లక్షల 80 వేలు పెట్టి బంగారు ఆభరణాలను వేలంపాటలో కొనుగోలు చేస్తే నకిలీ బంగారాన్ని తమకు అంటగట్టి బ్యాంకు అధికారులు చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నాడు. జరిగిన ఘటనపై మణుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడ. తమకు నకిలీ బంగారాన్ని అంటగట్టిన బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితుడు వేడుకుంటున్నాడు. మణుగూరులో పలు బ్యాంకులలో కొందరు బ్యాంకుల సిబ్బంది సహకారంతో నకిలీ బంగారం తాకట్టు పెట్టిన ముఠా గుట్టు ఇటీవల రట్టయింది. బ్యాంకులో సిబ్బంది సహకారంతో పైన బంగారం లోపల వెండితో చేసిన ఆభరణాలను తాకట్టు పెట్టి లక్షల రూపాయల అప్పుగా తీసుకున్నాడు పూజారి శ్రీనివాస్, వంశి అనే ఇద్దరు వ్యక్తులు.. అందులో వంశీ అనే వ్యక్తి తాను ఫిన్‌కేర్ బ్యాంకులో నకిలీ బంగారం తాకట్టు పెట్టానని పోలీసుల విచారణలో తెలిపాడు. అయినా కూడా అదే నకిలీ బంగారాన్ని వేలంపాటలో పెట్టి అమాయకులకు బ్యాంకు సిబ్బంది అంట కట్టారు. మోసం జరిగిందని గుర్తించిన బాధితులు గత 15 రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్న సిబ్బంది పట్టించుకోకపోవడం గమనార్హం. ఇదే విషయంపై బాధితులు పోలీసులను ఆశ్రయించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.


# అల్పపీడనం ఎఫెక్ట్..

## ఇక నాన్ స్టాప్ వర్షాలే వర్షాలే..

### వచ్చే 3 రోజుల వాతావరణ సూచనలివే..

**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈ రోజు నైరుతి బంగాళాఖాతం.. శ్రీలంక తీరంలో కేంద్రీకృతమై ఉంది.. దీని ప్రభావంతో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.. వచ్చే మూడు రోజులు వాతావరణ సూచనలు ఎలా ఉండనున్నాయో తెలుసుకోండి..**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా కేంద్రీకృతమైంది.. దీని ప్రభావంతో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ



వెల్లడించింది.. ఈ మేరకు అమరావతి వాతావరణ కేంద్రం బుధవారం ప్రకటన విడుదల చేసింది.. నైరుతి బంగాళాఖాతంలో నున్న నిన్నటి బాగా గుర్తించబడిన అల్పపీడనం ఈరోజు నైరుతి బంగాళాఖాతం.. శ్రీలంక తీరంలో కేంద్రీకృతమై ఉంది.. దీంతోపాటు అనుబంధి ఉపరితల ఆవర్తనం మధ్య-ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉంది.. ఈ బాగా గుర్తించబడిన అల్పపీడనం రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా శ్రీలంక-తమిళనాడు తీరాల వైపు ప్రయాణించే అవకాశం ఉంది. దీని ప్రభావంతో రాగల మూడు రోజులు కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాం :-** బుధవారం, గురువారం తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశం ఉంది. శుక్రవారం వాతావరణం పొడిగా ఉండే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :-** బుధవారం, గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. శుక్రవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశం ఉంది.

**రాయలసీమ :-** బుధవారం, గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. శుక్రవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.

# పోటీపడండి.. హార్డ్ వర్క్ కాదు స్మార్ట్ వర్క్ చేయండి..

## కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు..

**కొన్ని సూచనలు.. ఇంకొన్ని సలహాలు.. మరికొన్ని బాధ్యతలు గుర్తుచేస్తూ మొదటి రోజు కొనసాగింది సీఎం చంద్రబాబుతో కలెక్టర్ల సమావేశం. హార్డ్ వర్క్ కాదూ.. స్మార్ట్‌గా దూసుకు పోవాలని ప్రధానంగా కలెక్టర్లకు సూచించారు సీఎం..**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, బియ్యం మాఫియా పెరిగిపోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇకపై ఏ జిల్లాలో అయినా బియ్యం, గంజాయ్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలకు.. సీఎం చంద్రబాబు ఆదేశించారు.. గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని.. ఇందుకోసం ప్రతి ఒక్క అధికారి సీరియస్ గా పని చేయాలని చంద్రబాబు సూచించారు.. రెండు రోజులపాటు నిర్వహించే కలెక్టర్లు, ఎస్పీల సదస్సును బుధవారం సీఎం చంద్రబాబు ప్రారంభించారు. కొన్ని సూచనలు.. ఇంకొన్ని సలహాలు.. మరికొన్ని బాధ్యతలు గుర్తుచేస్తూ కలెక్టర్లతో మొదటిరోజు భేటీ కొనసాగింది. హార్డ్ వర్క్ కాదూ.. స్మార్ట్‌గా దూసుకుపోవాలని ప్రధానంగా కలెక్టర్లకు సూచించారు సీఎం చంద్రబాబు.. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీ పడినట్టే.. అభివృద్ధిలో జిల్లాల కలెక్టర్లు పోటీపడాలన్నారు. అభివృద్ధితో సంపద వస్తుందని.. అదే సంపదతో అభివృద్ధి సాధ్యమవు తుదన్నారు. ప్రతి సంక్షోభంలోనూ అవకాశాలుంటాయని.. వాటిని వెతుక్కోవడమే నాయకత్వమన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలు, విజన్ 2047పై కలెక్టర్లు, ఎస్పీలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. విజన్-2047 సాధన కోసం 20కి పైగా పాలసీలు తీసుకొచ్చామని సీఎం




చంద్రబాబు వివరించారు. రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఈ విజన్ అమలు కావాలన్నారు. 20లక్షల మందికి ఉద్యోగాలివ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మరోవైపు జిల్లాల్లో రేషన్, గంజాయి, డ్రగ్స్ మాఫియాను కూకటి వేళ్లతో పెకిలించాలని కలెక్టర్లను ఆదేశించారు చంద్రబాబు. 2027కల్లా పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఇటీవల ఐటీ మంత్రి అమెరికా పర్యటన సందర్భంగా విశాఖలో గూగుల్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిందని.. దీంతో ఉద్యోగ అవకాశాలు భారీగా పెరుగుతాయని సీఎం చంద్రబాబు తెలిపారు. కలెక్టర్ల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గత ప్రభుత్వ హయాంలో అడ్మినిస్ట్రేషన్ పాత్రే లేదన్నారు. రివ్యూ చేస్తున్న క్రమంలో ఎన్నో ఆర్థిక అక్రమాలు వెలుగులోకి వచ్చాయన్నా రు. అక్రమాలు, అన్యాయాలు అని తెలిసినా ఏ ఒక్క అధికారి అభ్యంతరం చెప్పలేదని.. ఈ విధానం సరికాదన్నారు. బియ్యం స్మగ్లింగ్ జరగకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు.

# జమిలీ ఎన్నికల పిచ్చి తుగ్లక్ నిర్ణయం

### సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం...కాంగ్రెస్ అధికార ప్రతినిధి తులసి రెడ్డి


**పులివెందుల డిసెంబర్ 11 సూర్య న్యూస్** జమిలీ ఎన్నికల నిర్ణయం పిచ్చి తుగ్లక్ నిర్ణయమని,సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య



అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం పులివెందులలో కాంగ్రెస్ కార్యాలయం లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జమిలీ ఎన్నికలు దేశానికి అనవసరమని, ఆచరణ సాధ్యం కాదని వారన్నారు.మొత్తం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లో ఎన్నికల ఖర్చు 0.01 శాతం మాత్రమే, జమిలి ఎన్నికల ద్వారా ఎన్నికల ఖర్చు తగ్గుతుంది అనడం సాకు మాత్రమే,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అభివృద్ధికి అడ్డు వస్తోంది అనడం లో వాస్తవం లేదు ఎన్నికల సమయం లో అప్పటికే అమలులో ఉన్న పథకాలకు ఇబ్బంది లేదు,ఎన్నికల కమీషన్ అనుమతి ఇస్తే కొత్త పథకాలు కూడా అమలు చేయవచ్చు. జమిలీ ఎన్నికలవలన అవినీతి విశృంకలమవుతుంది నియంతృత్వానికి దారి తీస్తాయి. అభివృద్ధి చెందిన అమెరికా దేశంలో జమిలీ ఎన్నికలు లేవు భిన్నత్వం లో ఏకత్వం మన దేశ విశిష్టత,అందుకు జమిలి ఎన్నికలు విరుద్ధం జమిలీ ఎన్నికలు జరపాలి అంటే రాజ్యాంగ సవరణలు అవసరం ఇందుకు లోక సభలో,రాజ్య సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ వుండాలి,మోడీ ప్రభుత్వానికి అంత మెజారిటీ లేదు.జమిలీ ఎన్నికల ఆలోచనను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది,మోడీ ప్రభుత్వం ఈ ఆలోచనను విరమించుకొనాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆలూరు అభివృద్ధి కి నిధులు కేటాయించాలి

**ఆలూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వేదవతి, నగరడోన రిజర్వాయర్ ప్రజాక్టులకు నిధులు కేటాయించి వెంటనే



పనులు ప్రారంభించడానికి కృషి చేయాలని అలాగే ఆలూరు మండలంలో తాగు నిటీ సమస్య తీవ్రంగా ఉందని. రైతులు పనులకోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నకు కూలీ రేట్లు పెంచి రైతు పొలాలకు కూలీలను అనుసందం ద్వారా పనులు ప్రారంభించాలని బుధువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లం శ్రీనివాస్ ను ఆలూరు మండల తెలుగుదేశం పార్టీ యువనాయకుడు కురుకుంద రఘు రామిరెడ్డి విశాఖపట్నం లోని అయన నివాసంలో కలసి ఆలూరు నియోజకవర్గం సమస్యలను వివరిచడం జరిగిందని దానికి అయన స్పందించి త్వరలో ఆలూరు నియోజకవర్గం లో పర్యటిస్తానని జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి నియోజకవర్గనికి నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని హామి ఇచ్చినట్లు సూర్య వెలుగు విలేకరికి ఫోన్ ద్వారా రఘు రామిరెడ్డి తెలిపారు.

# చలో కలెక్టరేట్ ధర్నాకు భారీగా తరలి రండి

### కత్రిమల చెన్నకేశవరెడ్డి



**పామిడి డిసెంబర్ 11 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను ఏమాత్రం పట్టించుకోలేదని ఆంధ్రప్రదే శ్లో ఉన్న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనగలం తెలియజేయాలని పిలుపుమేరకు అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయము నందున నిరసన దీక్షకు మద్దతు తెలపాలని పామిడి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల చెన్నకేశవరెడ్డి పిలుపునిచ్చారు. చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా ఏమాత్రం రైతులను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నందున రైతులకు అన్ని విధాల ఆదుకోవాలని కలెక్టరేట్ కార్యాలయం దగ్గర ధర్నా చేస్తున్నందున ప్రతి ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తరలిరావాలని తెలియజేశారు.

# తుంగభద్ర జ్యోతిష్యులకు జ్యౌతిష్య శిరోమణి పురస్కారం




**మంత్రాలయం 11 డిసెంబర్ సూర్య న్యూస్** తిరుమల తిరుపతి మహతి ఆడిటోరియం లో జరిగిన యన్. యస్. లైవ్ ఆస్ట్రో వారు జరిపిన జ్యౌతిష్య మహా సభ లో మంత్రాలయ మండలం తుంగభద్ర గ్రామ పురోహితులు ఫణీంద్ర జోషి కి జ్యౌతిష్య శిరోమణి అవార్డు తో సత్కరించారు.ఈ సందర్భంగా ఫణీంద్ర జ్యౌతిష్య వారి గురువులకు వారి మాతృమూర్తికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఇటువంటి ఘన సత్కారం తుంగభద్ర పురోహితులు జ్యోతిష్యులకు రావడం చాలా ఆనందకరమని తుంగభద్ర బ్రహ్మణ పండితులు అందరూ అభినందనలు తెలిపారు.

### సినీ నటుడు మోహన్ బాబు పై క్రిమినల్ కేసులను

# నమోదు చేయాలి

### రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బత్తిన నవీన్, చంద్ర శేఖర్ రెడ్డి


**కర్నూలు డిసెంబర్ 11సూర్య న్యూస్** సినీ నటుడు మోహన్ బాబు వార్త కవరేజ్ కు వెళ్లిన జర్నలిస్టుల పై దాడి చేయడం దారుణమని వెంటనే మోహన్ బాబు పై క్రిమినల్ కేసులు



నమోదు చేయాలని రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బత్తిన నవీన్, చంద్ర శేఖర్ రెడ్డిడిమాండ్ చేశారు.హైదారాబాద్ లోని మోహన్ బాబు ఇంటి వద్ద కవరేజ్ కు వెళ్లిన టీవీ 9 రిపోర్టర్ పై మోహన్ బాబు దాడి చేసిన ఘటన ను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జల్ పల్లి లోని మోహన్ బాబు ఇంటి వద్ద గొడవ జరుగుతుందని సమాచారం రావడం తో మీడియా ప్రతినిధులు వెళ్ళడం జరిగిందన్నారు. అక్కడ జరుగుతున్న గొడవను కవర్ చేస్తున్న టీవీ9 రిపోర్టర్ మైక్ లాక్కొని కొట్టడం వల్ల రిపోర్టర్ తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. నటుడిగా, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మోహన్ బాబు కుటుంబంలో జరుగుతున్న గొడవలకు సహనం కోల్పోయి రిపోర్టర్ల మీద దాడి చేయడం దారుణమన్నారు. కుటుంబ సమస్యను సరిదిద్దుకోలేక జర్నలిస్టుల పై ప్రతాపం చూపించడం ఏంటని ప్రశ్నించారు. వార్తలను కవర్ చేస్తే జర్నలిస్టుల పై దాడులు చేయడం ఫ్యాషన్ అయిపోయిందని మండిపడ్డారు. జర్నలిస్టుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# అయ్యప్ప ఇరుముడితో శబరిమలకు బయలుదేరిన ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అయ్యప్ప మాల ధరించి 41 రోజులు గడవడంతో ఇరుముడిని కట్టుకొని అయ్యప్ప దర్శనం కోసం కేరళలోని శబరిమలకు బుధవారం చిప్పగిరి నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు చిప్పగిరికి చేరుకొని అక్కడ శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే విరుపాక్షి స్వామితో ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారికి ధూప దీప



నైవేద్యాలను సమర్పించి స్వామివారికి ప్రత్యేక మొక్కుబడులను తీర్చుకున్నారు. అనంతరం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి స్వామి అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజుల ఇరుముడితో కేరళలో ఉన్న శ్రీ శబరిమల అయ్యప్పస్వామి దర్శనం కోసం అక్కడి నుండి బయలుదేరారు. వారికి భక్తులు అభిమానులు కార్యకర్తలు తండోపతండాలుగా తరలివచ్చి శబరిమల అయ్యప్ప స్వామిని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి క్షేమంగా దర్శించుకుని తిరిగి ఆయురారోగ్యాలతో రావాలని భగవంతుడిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హొలగుంద మండల వైకాపా నాయకులు కార్యకర్తలు ఎస్కే గిరి గర్జప్ప రాజు సిద్ధప్ప శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు

# వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తూ పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం ఉచిత పంటల భీమా ని ఎత్తివేయడం




గత ప్రభుత్వంలో సచివాలయం ద్వారా ఇస్తున్న యూరియా వంటి ఎరువులకు ముందుగా డబ్బులు చెల్లించమని అడగడం వంటి,నేడు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్టీఆర్ జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరుగు తుంది. కావున రైతు సోదరలు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జ్ కన్నీరు నాగేశ్వరరావు కోరారు.

### అంధుల ఆశ్రమంలో వర్ధంతి సందర్భంగా

# అన్నదాన కార్యక్రమం



**పులివెందుల డిసెంబర్ 11 సూర్య న్యూస్** పులివెందుల పట్టణం కచేరీ రోడ్ శ్రీ వీర అంధుల ఆశ్రమం యందు కీర్తి,శేశులు శ్రీమతి మంజుల,ప్రమీల రెండవ వర్ధంతి సందర్భంగా భర్త కుళ్లాయప్ప, పెద్ద కుమారుడు నాగమునీంద్ర, పెద్ద కోడలు సుష్మ,చిన్న కుమారుడు కులశేఖర మరియు కుటుంబ సభ్యుల చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు అనిమేల రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం మారి ఆరు నెలలు గడిచినప్పటికీ నందిగామ

# పట్టణంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

### మామూళ్ల మత్తులో జోగుతున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి మరియు సెక్రటరీ

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో గల 10వ వార్డులో గీతా మందిరం రోడ్డును ఆనుకొని భారీ అక్రమ నిర్మాణానికి తెరలేపిన



వైనం నందిగామ పట్టణంలో టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతో అధిక ఫ్లోర్లతో అక్రమ నిర్మాణాన్ని నిర్మిస్తున్న ప్పటికీ మున్సిపల్ కమీషనర్ చూసి చూడనట్లు అదే రోడ్డులో తిరగడమే తప్ప అక్రమ నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని నందిగామ పట్టణ ప్రజలు వాపోయారు.వ రాలాంటి మధ్య తరగతి పేద ప్రజలకేనా నిబంధనలు వర్తించేది బడా బిల్డర్లకు మరియు నిర్మిత యజమా నులకు మాత్రం నిబంధనలు వర్తించవా కమీషనర్ సాబ్ పట్టణ ప్రజలు గతంలో కమీషనర్ హేమమాలిని వారు విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఒక్క అక్రమ నిర్మాణాన్ని కూడా సహించకుండా నిర్మాణదారులపై చర్యలు తీసుకునే వారు అలాంటిది మీరొచ్చిన తర్వాత అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే విధంగా ఈ ఒక్క అక్రమ నిర్మాణమే సాక్ష్యంగా కనిపిస్తున్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు.

# కలెక్టర్ సారు మా గోస చూసి వెళ్ళండి...!

### డ్రైనేజీ లేక రోడ్లపై మురుగు నీరుపారుతున్నా పట్టించుకోని వైన్యం!

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు...!

**రాయదుర్గం డిసెంబర్ 11 సూర్య న్యూస్** గుమ్మఘట్ట మండలం రంగచేడు గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రతి రోజు విధిగా పారిశుధ్య నిర్వహణ చేపటాల్సిన





అధికారులు అలసత్వం వహిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు, పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో అధికారులు పనుల పర్యవేక్షణ చేపట్ట కపోవడంతో సక్రమంగా కొనసాగడం లేదనే విమర్శలు కనిపిస్తున్నాయి,

**రోడ్డుపై పారుతున్న మురుగు నీరు...!** డ్రైనేజీలు లేక వ్యవస్థ సరిగా లేకపోవడంతో రోడ్లపై పారుతుంది. మురికినీరు రోడ్లపై పారుతుంది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మురికి నీరు రోడ్డుపైనే నిల్వ ఉండటంతో చుట్టూ పక్కన నివసిస్తున్న వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు, మురికినీరు రోడ్డుపైనే నిలుస్తుండడంతో పరిసరాలు దుర్గంధభరితంగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు, సాయంత్రం అయితే చాలు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి,అసలే వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉంది, ప్రజలు, దోమల బెడద తో మరింత కష్టాలు ఎదుర్కొంటున్నారు, మురుగునీరు పోవడానికి కొన్ని చోట్ల కాలువలు ఉన్నా, అవి పూడుకుపోయి నిరుపయోగంగా మారాయి. దీంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది,

**విన్నవించినా స్పందన కరువు...!...** పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ స్పెషల్ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య నిర్వహణ పై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో మురుగు కాల్వల పూడిక తీయడం తో పాటు, పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

### నోడల్ అధికారి విజయ్ కుమార్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్** రైతుల యొక్క పొలం సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని మండల నోడల్ అధికారి విజయ్ కుమార్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బెల్డోన గ్రామంలో రెవెన్యూ కార్యదర్శి చంద్రనాయక్ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పొలం సమస్య ఉన్న రైతులందరూ కూడా దరఖాస్తులు ఇవ్వగా వాటిని





స్వీకరిస్తూ రైతుల కు అవగాహన కల్పించి మీ సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు తెలిపారు.ప్రభుత్వం రైతుల కొరకు వారు ఎక్కువగా కార్యాలయాలకు తిరగకూడదని వారి సమస్యలు ఏది ఉన్న వెంటనే పరిష్కరించుకొరకే ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ రైతులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కరివేముల సావిత్రి భర్త గోవిందు మండల సర్వేర్ నారాయణ,ఆర్ఐ సునీత, ఎండోమెంట్ అధికారి రంగస్వామి, సచివాలయ సర్వేర్ రాము నాయక్, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో గ్రామాలు

### కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

### ఎంపీటీసీ రజిని, సీనియర్ నాయకుడు జనార్ధన్ స్వామి,యూత్ నాయకులు పోతురాజు రాముడు

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వ పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధ్యమని చిప్పగిరి ఎంపీటీసీ రజిని, టిడిపి సీనియర్ నాయకుడు జనార్ధన్ స్వామి,యూత్ నాయకులు పోతురాజు అన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో గ్రామాలలో గతంలో లేని అభివృద్ధిని చేసి చూపిస్తునా న్నరన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరి లో ఎంఆర్సి కార్యాలయం వద్ద నుంచి ఎస్సీ కాలనీ వరకు ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణమునకు ఎంపీటీసీ రజిని భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిపాలన దక్షుడు, అనుభవమున్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు





చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు ప్రచారం చేసే అసత్యాలను నమ్ముతూ ఎవరు కూడా కూటమి ప్రభుత్వంపై అపోహాలు పడనవసరం లేదన్నారు. గత ఐదు సంవత్సరాలలో గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి జాడే లేదన్నారు. టిడిపి నాయకులు సుంకన్న, వీరాంజనేయులు, అశోక్ పాల్గొన్నారు.

### పాడేరు ఏకలవ్య, గురుకుల పాఠశాలను సందర్శించిన
## శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**పాడేరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** పాడేరు ఏకలవ్య, గురుకుల పాఠశాలను సందర్శించిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గత వారం రోజులు ముందు 7వ తరగతి విద్యార్థినిపై జరిగిన సంఘటన గురించి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పాఠశాల సిబ్బంది విద్యార్థినులతో లేని పోని ప్రలోభాలు పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తో మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణలో పిల్లలు పర్యవేక్షణ లో ఉండి వాళ్లకు బద్రతగా చూసుకోవాలని సూచించారు. తరగతి గదిలో





సందర్శించి హాస్టల్ రూమ్ లో ఉండవలసిన పిల్లలు లగేజ్లు, క్లాస్ రూమ్ లోనే ఉండి పిల్లలు అక్కడ పడుతున్న ఇబ్బందులను చూసి ఆవేదన చెందారు, అక్కడ నుండే తక్షణమే విషయాన్ని అధికారులు దృష్టికి పోన్ ద్వారా సమాచారం అందించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ అందరు బాగా చదువు కోవాలనీ ,మీ తల్లి తండ్రులు మీ మీద ఎంతో నమ్మకంతో బడికి పంపిస్తున్నారనీ, తల్లితండ్రులు ఆశయాలు నిరాశ చెందేలా మీరు ప్రవర్తించ కూడదని విద్యార్థినులకు సూచనలు చేశారు. ఎమ్మెల్యే తో పాటు కూడా సురేష్ కుమార్, కూడా సుబ్రమణ్యం,తదితరులు పాల్గొన్నారు.

### రైతాంగ, ప్రజా సమస్యలపై సమరశీల
## పోరాటాలు నిర్వహిస్తాం

**పంట కాలువల నిర్మాణాలు పూర్తి చేసే వరకు ఉద్యమిస్తాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్**

**దేవనకొండ డిసెంబర్ 11 సూర్య న్యూస్** మండలంలో రైతాంగ, ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు ,హంద్రీనీవా పంట కాలువల నిర్మాణాలను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ, వీరశేఖర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన దేవనకొండలో మూగి తాత దర్గా కమ్యూనిటీ భవనం ఆవరణలో సిపిఎం మండల మహాసభలు ఆ పార్టీ నాయకులు సూరి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు సిపిఎం జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అమరులైన సిపిఎం పార్టీ జాతీయ నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి, పల్లె దొడ్డి సిపిఎం శాఖ కార్యదర్శి శ్రీరాముల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండ్ ప్రాంగణం నుండి రహదారుల గుండా ర్యాలీ నిర్వహించి బహిరంగ సభలో వారు ప్రసంగిస్తూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతాంగానికి ప్రధాన ఆసరాగా ఉన్న హంద్రీనీవా ప్రధాన కాలువ వెంబడి పంట కాలువ నిర్మాణాలను పూర్తిచేసే వరకు ఉద్యమిస్తామని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ట్రూ అప్. చార్జీల పేరుతో విద్యుత్తు బిల్లులు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై పెను భారం మోపిందన్నారు. సిపిఎం పార్టీని మండలంలో అన్ని గ్రామాల్లో విస్తరింప చేసుకుని బలోపేతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు. రాఘవరెడ్డి , పరమేశు యూసుఫ్ భాష, మహబూబ్ బాషా, శ్రీనివాసులు, హమాలి నాగేషు పి కోటకొండ, తిర్నేకల్లుదేవనకొండ,పల్లె దొడ్డి తదితర గ్రామాల సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.



### అనుచిత వ్యాకలు చేసిన మోహన్ బాబుపై
## చర్యలు తీసుకోండి

**వర్కింగ్ జర్నలిస్టులు డిమాండ్**

**పామిడి డిసెంబర్ 11 సూర్య న్యూస్** సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై వీధి రౌడీలా ప్రవర్తించిన మోహన్ బాబు పై చర్య తీసుకోవాలని బుధవారం వర్కింగ్



జర్నలిస్టుల ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీనారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం జర్నలిస్టు సంఘాలు నాయకులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై ఏకంగా ఇష్టానుసారంగా మాట్లాడుతున్న జర్నలిస్టులు పత్రికా రంగంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేసే జర్నలిస్టులపై దాడులు చేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి ఎందుకంటే ఏమాత్రం కేవలం ప్రజల కోసం పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులపై కొంతమంది అధికారులు కూడా చిన్న చూపు చూస్తున్నారు అలాంటి వారిపై త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దగ్గరికి ఫిర్యాదు చేయడానికి కూడా ఏమాత్రం వినపడదు ఎందుకంటే అన్నీ తెలిసిన సినీనటుడు మోహన్ బాబు ఇలా మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు ఏది ఏమైనా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ,నాగరాజు ,రాచేపల్లి శ్రీనివాసులు , రమణారెడ్డి ,కిరణ్ ,శ్రీధర్, సుబ్బు, సూరి ,కమ్మిరెడ్డి ,గోపాల్, బీమా ,తదితరులు పాల్గొన్నారు.

# భూతనాధుడుకి అష్టాదశ ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం

**శివాలయం పీఠం యాకయ్య గురుస్వామి**

**మణుగూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** పట్టణంలోని శివలింగాపురం పరిధిలో స్వయంబుగా వెలసిన శ్రీశ్రీశ్రీ నీలా సుందరి దేవి సతిసమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల శివాలయం పీఠంలో అర్చకులు అద్వైత్ శర్మ గురుస్వామి, గురుస్వాములు యాకయ్య, విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ ధర్మశాస్త్రా, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన భూతనాధుడుకి అష్ఠాదశ ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా నిత్య పూజలో భాగంగా గణపతి, షణ్ముఖ, నెయ్యాభిషేక ప్రియుడికి అష్టోత్తర నామాలతో గురుస్వామి విద్యాసాగర్ రెడ్డి గురుస్వామి ప్రశాంత్ తో పూజలు చేయించారు. అనంతరం మాలధరించిన స్వాముల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు అద్వైత్ శర్మ స్వామి గౌరమ్మకు, వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతికరమైన బుధవారం పర్వదినం పురస్కరించుకుని అయ్యప్ప స్వామిని గంగజలంతో శుద్ధి చేసి



వివిధ రకాల పండ్ల రసాలు, అష్టమూలికల తైలం, పన్నీరు, పంచామృ తాలతో వేదమంత్రాల నడుమ అభిషేకం నిర్వహించారు. అనంతరం గంగజలం, పసుపు, కుంకుమ, గంధం, విభూధితో శుద్ధి చేసిన జలంను పీడితదోషాలు తొలగించి,అష్ట ఐశ్వర్యాలు కలిగించి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మాలధరించిన అయ్యప్ప స్వాములపై చల్లి, తీర్థ ప్రసాదాలు అందించారు. అలంకార ప్రియుడికి పుష్పాలతో అలంకరణ చేసి ఆభరణాలను ధరించి యాకయ్య గురుస్వామి తయారు చేయించిన మంత్రదండం సమర్పించిన అనంతరం అయ్యప్పస్వామి మాలాధారులకు కన్నులపండుగగా కనువిందుచేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం పీఠం గురుస్వాములు మోర్ శ్రీను, సదానందం, నాగేశ్వరరావు, వీరన్న, బాలు, మధు, పట్టాభి, పెరు స్వాములు కర్పూరం వెంకన్న, వెంకన్న, గథ స్వాములు కనుకు రమేష్, నరేంద్ర రెడ్డి, అతిరామ్, గంట స్వాములు రాజేంద్రప్రసాద్, పుల్లయ్య, సంతోష్, కత్తి స్వాములు సాయి, చరణ్, వంశీ, సందీప్, వరుణ్, వీరబాబు, సంతోష్, శివ, వికాస్, ఆదినారాయణ, కన్నె స్వాములు, మహిధర్, సోమేశ్, రామకృష్ణ, సాయి, రాము, చల్లా వెంకన్న, పవన్ తదితర స్వాములు పాల్గొన్నారు.


### కూటమి సూపర్ సిక్స్ హామీలు గుప్పించి
## రైతన్నలకు కికురింత

**అనంతపురం డిసెంబర్ 11సూర్య న్యూస్** గత ప్రభుత్వం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో కౌలు రైతులు,అటవిభూమి సాగుదారులు, రైతులు మొత్తం యాభై మూడు లక్షల యాభై మూడు వేల మంది రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడి ఇస్తూ, ప్రతి రైతుకు పదమూడు వేల అయిదు వందల రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం జరిగింది. అంతేకాకుండా ఉచిత పంటల భీమా కూడా జమ చేసిన ప్రభుత్వం వైయస్ఆర్ ప్రభుత్వం,సున్నా వడ్డీతో ఋణాలను అందించి రైతుల ఇండ్ల దగ్గరకే రైతుల సలహాలు,సూచనలు ఇవ్వడానికి దాదాపు 10778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి 9 గంటల ఉచిత కరెంట్ ఇస్తూ ఉచిత భూసార పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పండ్ల తోటలకు ప్రోత్సహించి పాడి పక్షుల సంపదకు విరివిగా ఋణాలు అందించి పాలను ప్రభుత్వమే సేకరించి రైతన్నను ఆదుకున్న ప్రభుత్వం వైయస్ఆర్ ప్రభుత్వమని,ఈ రాష్ట్రములోనున్న రైతన్నలందరు ముక్తకంఠం తో చెప్పగలరు. 20224 ఎన్నికలలో మూడు పార్టీలు ముచ్చటగా కలిసి రైతన్నకు అనేకమైన హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతన్నల నడ్డి విరిచిందని 2024 -25 బడ్జెట్ లో దాదాపు 43402 కోట్ల రూపాయలు కేటాయించారు అది ఎక్కడ ఖర్చు పెడుతున్నారో తెలియదు అంతేకాకుండా వీరు అధికారం చేపట్టినప్పటికి 7100 కోట్ల ప్రభుత్వ ఖజానాలో ఉండగా అప్పటికే ఖరీఫ్ సీజన్ మొదలయినప్పటికి ఒక్కరుపాయి కూడా పెట్టుబడి సహాయం చేయలేదు ఇరభై వేల రూపాయాల్లో వంతు కూడా పెట్టుబడి సహాయం అందించలేని ద్రౌభాగ్య ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం,అకాల వర్షాలతో అరటి తోటలు,వేరుశనగ పంట, పప్పు శనగ పంట, నష్టపోతే వారికి ఒక్క రూపాయి కూడా సహాయం అందని పరిస్థితులు ఏర్పడ్డాయి ఈ అనంతపురం జిల్లాలో ఖరువు విలయతాండవం చేస్తుంది అలాంటి జిల్లాకు కూడా ఒక్క రూపాయి సహాయం అందలేదంటే ఎంతటి కికురింత ప్రభుత్వమో ప్రజలకు అర్థమయ్యింది. ప్రజలు రైతన్నలు విద్యార్థులు నిరుద్యోగులు మొత్తం అందరిని నట్టేట ముంచి కేవలం వారి రాజకీయ పదవుల కోసం వెంపర్లాడుతున్నారని ప్రజల బాగోగులు పరిపాలన మీద ద్యాస గాని అసలే లేదు, అందుకే వీరు చేసిన మోసాలకూ మా జగనన్న నాయకత్వంలో అనంత వెంకటరామిరెడ్డి సారధ్యంలో ఎప్పుడు ప్రజల వైపు పోరాటం సాగిస్తామని తెలియజేస్తూ ఈ నెల 13 న జరిగే రైతు భరోసా ర్యాలీను రైతన్నలు ప్రజలు విధ్యార్థులు,నిరుద్యోగులు,పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జగన్ ప్రజా సంక్షేమసంఘం వ్యవస్థాపకులు కట్టుబడి తానీషా పిలుపునిచ్చారు.



### సాగునీటి సంఘం ఎన్నికలపై మండల అధికారుల సమీక్ష

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న జరగబోయే సాగునీటి సంఘ ఎన్నికల ఏర్పాట్లకు కావలసిన వాటిపై బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఇజాద్ అహ్మద్ అధ్యక్షతన ఎంపీడీవో అల్లా బకాష్, ఎస్సై సతీష్ కుమార్ తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలలో పోలీసులు గట్టి నిఘ ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్టీల సభ్యులతో పాటు ప్రజలు కూడా మాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ విరేష్, వీఆర్వో గోవిందప్ప,సాగునీటి సంఘం ఎన్నికలు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన గీతా జయంతి వేడుకలు

**కర్నూలు డిసెంబర్ 11సూర్య న్యూస్** భగవద్గీత ఉపనిషత్తుల సారాంశమని, బ్రహ్మ విద్య అని, అటువంటి బ్రహ్మవిద్య అయిన భగవద్గీతపై శ్రాద్ధ కలగాలంటే ఎన్నో జన్మల సుకృతం ఉంటేనే సాధ్యమవుతుందని, ప్రముఖ ధార్మికవేత్త, విశ్రాంత అధ్యాపకురాలు సద్గురు భానుమతమ్మ అన్నారు. విద్యాప్రకాశానందగిరి స్వామి గీతా ప్రచార ధామం, కర్నూలు వారి ఆధ్వర్యంలో భగవద్గీత సహస్ర గళార్చన పేరుతో నిర్వహించిన గీతా జయంతి వేడుకల సందర్భంగా వారు ముగింపు సభా కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. భగవద్గీతపై భక్తులకు ఉన్న అనేక సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు రెండు వేల మంది పాల్గొన్నారు. గీతా ప్రచార సంఘం అధ్యక్షులు గీతారత్న డి.వి.రమణ గీతా ప్రచారానికి చేస్తున్న కృషిని పలువురు ప్రశంసించారు. భగవద్గీతలో ప్రతిభ కనబరిచి, మైసూరు దత్తపీఠం నుండి బంగారు పథకం సాధించిన రాయచోటి నాగ జ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్నూలు నగర కమీషనర్ రవీంద్ర బాబు, చిన్మయ మిషన్ మాతా సుప్రేమానంద, గీతా ప్రచార సంఘం సభ్యులు ఇల్లూరు రమణ, సింహాద్రి రమేశ్, జగన్, అనంత అనిల్, మహాబలేశ్వర్, నాగోజీ, సత్యసాయి సేవాసమితి బృందంతో పాటు, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ భూములను కాపాడండి

**-జై భీమ్ యువతా ఫౌండేషన్ అధ్యక్షులు ఆవుల సోమన్న**

**దేవనకొండ డిసెంబర్ 11 సూర్య న్యూస్ :**

జై భీమ్ యువతా ఫౌండేషన్ అధ్యక్షులు ఆవుల సోమన్న ఆద్వర్యం లో పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా అయన



మాట్లాడుతూ మండల పరిధిలో ని వెలమకూర రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని కబ్జా కు గురియినది అని ఆర్డీవో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని వారు అన్నారు.అలాగే యొక్క కబ్జా చేసిన వారిపై సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉద్యమాలు చేస్తాము అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువతా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మునిస్వామి, టైలర్ రాజు, హజీ, అవినాష్, సంతోష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రేపు జరిగే ధర్నాను విజయవంతం చేయండి

**అన్నదాతలకు అండగా పోస్టర్లు విడుదల ...పోస్టర్లు విడుదల చేసిన వైఎస్ఆర్ సిపి ఇంచార్జ్, చైర్మన్‌లు**

**పులివెందుల డిసెంబర్ 11 సూర్య న్యూస్** అన్నదాతకు అండగా 5వైయస్సార్ సిపి, దగా చేస్తున్న కూటమి సర్కార్ పై నిరసనగలం పోస్టర్లను మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు బుధవారం వైఎస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన అన్ని జిల్లాలలో కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులతో ర్యాలీగా వెళ్లి విజ్ఞాపన పత్రం అందజేయాలి అనే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయం నిరసిస్తూ తక్షణమే రైతులకు పెట్టుబడి సాయం ఏడాదికి 20 వేల రూపాయలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని, ధాన్యానికి కనీసం మద్దతు ధర ఇవ్వాలని, దళారీ వ్యవస్థను తొలగించి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తేమ లెక్కలతో రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని, ఉచిత పంటల బీమాను పునరుద్ధించాలని, రైతులపై అదనపు భారం మోపే చర్యలను కూటం ప్రభుత్వం మానుకోవాలని వైకాపా పార్టీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, రైతులు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాదర్బాషా, జెసిఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, నూరుల్లా, సంపత్, పూజారి నవీన్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# సల్ల రామకృష్ణ సేవలకు గుర్తింపు

**సర్టిఫికెట్ జారీ చేసిన నమో అప్ జాతీయ బృందం**

**పాడేరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ కు నమో అప్ జాతీయ బృందం అభినందనలు తె లుపుతూ సర్టిఫికెట్ జారీ చేశారు, బీజేపీ







పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొవడమే కాకుండా తన శక్తీ మేరకు ఉన్నదాంట్లో అవసరం వున్నా పేద ప్రజలకు ఆర్థిక, నిత్యావసర వస్తువులు అంద జేస్తూ తన ఉదారతను చాటు కుంటున్నారు, పార్టీ కార్యక్ర మాలు, సేవా కార్యక్రమాలు నమో అప్ లో నమోదు చెయ్యటం లో 41 వేల సంఖ్యలో సల్ల రామకృష్ణ వున్నారనీ, 2024 లో ఉత్తమ సేవా కార్యకర్త గా అల్లూరి జిల్లా నుంచి సల్ల రామకృష్ణ నిలిచారనీ గుర్తించి ఇచ్చారని పార్టీ పెద్దలు తెలిపారు. ఈ సందర్బంగా బీజేపీ నేతలు కురుస ఉమా మహేశ్వర రావు, పాంగి రాజారావు,పాంగి మత్స్య కొండ బాబు, మినుముల గోపాల పాత్రుడు,పెనుమాక రవికుమార్, పాంగి రవిచంద్ర, పాపటి రాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా భగవద్గీత జయంతి వేడుకలు

**దేవనకొండ డిసెంబర్ 11 సూర్య న్యూస్** భగవద్గీత జయంతి కార్యక్రమం స్థానిక మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఘనంగా నిర్వహించారు.



భగవత్గీత సారాంశం సర్వ మానవాళికి జ్ఞానోదయం కలిగించి సన్మార్గం లో పయ నింపజేసీ జీవితం సుఖమ యం చేస్తుంది. సర్వమానవ సోదరా భావం, త్యాగనిరతి, విశ్వావ్యాపిత భగవానుని తత్వం తెలియజేసి లోకా కల్యాణనికి ఉపయోగ పడుతుంది. మానవులందరు భగవత్గీను తమ ఆదర్శజీవితానికి మార్గంగా ఎంచుకోవాలని కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమం లో విశ్వహిందు పరిషత్ కార్యకర్తలు శ్రీనివాస యాదవ్, ఆకుల భీమేష్, పులికొండ రామాంజినేయులు, కౌలుట్ల, మల్లికార్జున రెడ్డి, రంగప్పాచారి,వెంకప్ప, వీరాచారి, సత్యన్న ఎల్లప్ప,వీరేష్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా యలమంచిలి కార్తీక్ జన్మదిన వేడుకలు

**కూటమి నేతలతో కలిసి కేక్ కట్ చేస్తున్న ప్రత్తిపాటి శ్రీధర్ , అడ్డూరి శ్రీరామ్**

**విజయవాడ డిసెంబర్ 12 సూర్య న్యూస్** పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి.సత్యనారాయణ చౌదరి తనయుడు యలమంచిలి కార్తీక్ జన్మదిన






వేడుకలను కూటమి నేతలు భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కూటమి నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఎంత ఎదిగిన ఒదిగి ఉండే మనస్తత్వం కార్తీక్ బాబుదని అన్నారు . ప్రజాసేవలో ఎల్లప్పుడు ముందుండే కార్తీక్ మరెన్నో పుట్టినరోజులను జరుపుకొని ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. బిజెపి యువ నాయకులు పైలా సురేష్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కరకట్ట వద్ద గల చిగురు నవజీవన్ బాల భవన్ లోని బాలలకు అల్పాహారం, బ్రెడ్, పండ్లు , పాలు పంపిణీ చేశారు. బాలల సమక్షంలో కేక్ కట్ చేశారు, భవానిపురం వెంకట వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చీరలు, దుస్తులు,పండ్లు అందజేశారు. పైలా సురేష్ మాట్లాడుతూ పశ్చిమ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకునే యువ నాయకుడు కార్తీక్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కూటమి నేతలు బోగవల్లి శ్రీధర్, బి ఎస్ కె పట్నాయక్, గుర్రంకొండ, గుడివాడ నరేంద్ర రాఘవ, ఉమ్మడి వెంకటేశ్వరరావు, పత్తి నాగేశ్వరరావు, అర్షద్, పి వి చిన్న సుబ్బయ్య, వేరుకొండ ఉమాకాంత్, తాజుద్దీన్, రేఖపల్లి శ్రీను, బొమ్ము గోవిందు, ఏలూరి శరత్, ప్రదీప్ రాజ్, దొడ్ల రాజా, పగడాల కృష్ణ, వేంపల్లి గౌరీ శంకర్, నాగోతి రామారావు, బుల్లబ్బాయి, తిరుపతి సురేష్, తిరుపతి అనూష, ముదిగొండ శివ, భాను, ముదిరాజ్ శివాజీ, మల్లీ , అఖిల్, పచ్చిపులుసు ప్రసాద్, దేవిన హరిప్రసాద్, బెవరశ్రీను,మల్లెపు విజయలక్ష్మి, రౌతు రమ్య, చింతా బాబి, మంతెన తరుణ్ కూటమి నేతలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెంకటంపేటలో గ్రామ రెవెన్యూ సదస్సు

**దుత్తలూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో గారి ఆదేశాలు మేరకు గత 6వ తేదీ నుంచి మండలంలోని పలు గ్రామాల్లో భూ రీ సర్వే గ్రామ రెవెన్యూ



సదస్సులు జరుగుతున్న నేప థ్యంలో బుధవారం వెంకటంపేట గ్రామ సచివాలయం నందు దుత్తలూరు మండల తహశీల్దార్ వై నాగరాజు ఆధ్వర్యంలో భూ రీ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ రీ సర్వే ద్వారా భూమి యొక్క లోటు పాట్లు సరిచేసుకోవడానికి ప్రభుత్వం ఇదొక మంచి అవకాశం కల్పించదని అన్నారు. అలాగే ఈరోజు జరిగినటువంటి గ్రామ సభలో గ్రామస్తులు పాల్గొని అర్జీలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విజన్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం

**శ్రీ సాయి గణపతి ఆటో,లారీ ఓనర్స్ మరియు డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం**

**కాకినాడ డిసెంబర్ 11 సూర్య న్యూస్** విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సామర్లకోట లో శ్రీ సాయి గణపతి ఆటో ఓనర్స్ లారీ మరియు డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహెూన్నత్ మరియు డాక్టర్ మాధురి,ఈ వైద్య శిబిరంలో జనరల్ సమస్యలు మరియు షుగర్, బిపి, థైరాయిడ్ సమస్యలు చూడడం మరియు కంటి వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేసి కంటి సంబంధిత సమస్యలను కూడా చూడడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో మందులు సగం రేటుకే ఇవ్వడం జరిగినది. డాక్టర్ ఫీజు లేకుండా షుగర్ టెస్ట్ ఉచితంగానే జరిగినది ఈ వైద్య శిబిరాన్ని అనేక మంది వినియోగించు కుంటున్నారని డాక్టర్ మహెూన్నత్ తెలిపారు. ఈ వైద్య




శిబిరంలో మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు చూడట%శీ% జరుగుతుంది. ఇంకా ఇలాంటివి అనేకమైన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు తరపు నుంచి నిర్ణయం తీసుకోవడం జరిగినది. ఇలాంటి అనేకమైన వైద్య శిబిరాలను తీసుకొని ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని మనవి చేస్తున్నామని విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మహెూన్నత్ తెలియజేశారు. సామర్లకోట మన పట్టణము మన జనము మన ప్రాంతము అందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాము. ఇలాంటి అవకాశం ఇచ్చినటువంటి ఆటో, లారీ యూనియన్ నాయకులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్. మహెూన్నత్, వైద్య బృందం తరపు నుండి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు, వైద్య బృందంవారు, ఆటో, లారీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## వేదాద్రి దేవస్థానం హుండీ లెక్కింపు

**జగ్గయ్యపేట డిసెంబర్ 11 సూర్య న్యూస్** మండలంలోని వేదాద్రి గ్రామంలో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో బుధవారం



స్వామి వారి హుండీ లెక్కించారు. దేవదాయ శాఖ, నంది గామ డివిజన్, తనిఖీదారు జి పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వియల్ ఇందిరా దత్తు వారి ప్రతినిధి కెసిపి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి రామ్ ప్రసాద్ సమక్షంలో 10 హుండీలు తెరిచి లెక్కించగా 4నెలల 11 రోజులకు గాను మొత్తం రూ.23,92,922 ఆదాయం లభించింది. ఈ హుండీల లెక్కింపులో పరిటాల గ్రామానికి చెందిన శ్రీ దుర్గా శివ సాయి సేవ సంఘం వారు, దేవస్థాన అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేశారు.

## గీతాజయంతి ఉత్సవాలు



**జగ్గయ్యపేట డిసెంబర్ 11 సూర్య న్యూస్ :** మార్గశిర శుద్ధ ఏకాదశి (గీతా జయంతి) సందర్భంగా జగ్గయ్యపేట లోని ఆనంద సాయి ఆల యంలో గీతామాతకు,శ్రీకృష్ణ పరమాత్మకు అర్చన ,శ్రీమద్భ గవద్గీతా హెూమం నిర్వహిం చారు. భక్తులు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గీతా జయంతి సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాలలో గీతా పారాయణం, హెూమాలు,ప్రత్యేక పూజలు జరిగాయి.

## అన్నదాతకు అండగా వైఎస్ఆర్ సీపీ కార్యక్రమం విజయవంతం చేయాలి

**అల్లూరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పిలుపునిచ్చిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు**



**పాడేరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈ నెల 13 తేదీన పాడేరు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరు వారికి రైతుల సమస్యలపై ర్యాలీగా బయలుదేరి వినతి పత్రం అందజేయుటకు అల్లూరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, శాసన సభ్యులు మత్స్య రాస. విశ్వేశ్వర రాజు పిలుపునిచ్చారు, కావున ఈ కార్యక్రమానికి అల్లూరి జిల్లా శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ లు,మాజీ శాసన సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు,జెడ్పీటీసీలు, ఎంపీపీ లు, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొని, ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలు గజెట్ నోటిఫికేషన్ విడుదల


**కాకినాడ బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్ :** ఈ నెల 14 జరిగే సాగునీటి సంఘాలకు ఎన్నికలకు ఈ గజెట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



జిల్లాలో సాగునీటి సంఘాలకు ఎన్ని కలకు ఈ గజెట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లాలోగాల 236 సాగునీటి సంఘాలు, 1992 టెరిటో రియల్ నియోజకవర్గలు, 20 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 110 మైనర్ ఇరిగేషన్ కమిటీల ఎన్నికల నిర్వహణకు ఈనెల 11వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 14వ తేదీన సాగునీటి సంఘాలు ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలు ఆయా తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, నీటిపారుదల శాఖ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయం, రైతాంగమే రాష్ట్రానికి ప్రాణం అనే ఉద్దేశ్యంతో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి చివరి ఎకరం వరకూ సాగు నీరు అందజేయాలనే లక్ష్యంతో సాగునీటి సంఘాలను పునరుద్ధరించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం సాగునీటి సంఘాలకు రెండు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయని ఈ నెల 14 న సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను, డిసెంబర్ 17,2024 న డిస్ట్రిబ్యూషన్ కమిటీకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు.

## విద్యుద్ఘాతంతో గాయపడిన కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేత

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లైం స్టోన్ మైన్స్ లో గత నెల నవంబరు 29 వ తేదీన జరిగిన విద్యుద్ఘాతంలో



గాయపడిన పొగిలి గంగారాజుకి జాయింట్ యాక్షన్ కమిటీ జెఎల్ఎం వారు 1.41 లక్షల నిధులు సేకరించి ఆర్థిక సహాయాన్ని అందచేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ - %జీఎవీ% లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు కాంట్రాక్టర్ 8 నెలల నుండి జీతాలు ఇవ్వక భద్రత సామాగ్రి ఇవ్వడంలో లోపం మెడికల్ ఇన్సూరెన్స్ కట్టడంలో లోపం అనేక లోపాలను దాచి పెట్టి కార్మికుల యొక్క ఆరోగ్య మరియు భద్రత విషయంలో అలసత్వం వహిస్తున్న %వీ/ం%.గాదె శ్రీనివాస్ అనేక రకాలుగా ఇబ్బందీ పెడుతుంటే ఇక్కడ ఉన్న యాజమాన్యం చోద్యం చూస్తుందని యూనియన్ నాయకులు మండిపడ్డారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైన పరిస్థితిని చక్కబెట్టాలని లేదంటే కార్మికులు అందరూ కలసి త్వరలోనే అడ్మిన్ బిల్డింగ్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. బాధితుడికి తక్షణ సహాయం మరియు గంగరాజు పూర్తి ఆరోగ్యంతో కోలుకునేంత వరకు అయ్యే పూర్తి ఖర్చును కాంట్రాక్టర్ భరించాలని లేదంటే అతనిపై యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే తమ వంతగా ఆర్థిక సహాయం అందించిన తోటి కార్మికులకు ,రిటైర్డ్ ఉద్యోగులకు ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వసరావు, కంపావెంకటేశ్వర్లు,కోటేశ్వరరావు, ప్రసాదబాబు,రామచంద్ర నాయక్,రాంప్రసాద్,దేవోజీ, హేమ నాయక్,జోమీ థామస్,సురేష్,భాస్కర్,భూపతి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవోక్తీ చిడిపి సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో... జైపూర్ లెగ్స్,రోబోటెక్ లెగ్స్ మరియు క్యాలిపర్స్ అందించుట

**కొవ్వూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో విజయవాడ సుదీక్షన్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన మరియు పలు ప్రాంతాలకు చెందిన 40 మంది వికలాంగులకు జైపూర్ లెగ్స్, రోబోటిక్ లెగ్స్, క్యాలిఫర్స్ విజయవాడ లో ఉచితముగ ఇప్పించడం జరిగింది %ూా. ా. ా% జోడాల వెంకటేశ్వరావు సహకారం మరియు ప్రయాణ ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన దాతలు కొవ్వూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే గౌరవనీయులు ముప్పిడి వెంకటేశ్వరరావు 5,000 వేల రూపాయలు, కొవ్వూరు నియోజకవర్గం టిడిపి నాయకులు కంఠమణి రామకృష్ణ 5,000 వేల రూపాయలు, ఫ్రెండ్స్ బాబు అన్న ప్రవీణ్ అన్న అబెద్నెగో 5,000 వేల



రూపాయలు, అబెద్నెగో ఫ్రెండ్ 10,000 వేల రూపాయలు, మరియు తాళ్లపూడి విజయ్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ విజయ్ సార్ 1,500 రూపాయలు, సర్పంచ్ చిడిపి గ్రామం పొలదుగుల లక్ష్మణరావు 1,000 రూపాయలు, దేగపాటి అబ్బులు కుటుంబం 1,000 రూపాయలు, తాళ్లపూడి సుహానా నేచురల్ పవర్ సిస్టమ్స్ సబీర్ భాష అన్న 500 రూపాయలు తాళ్లపూడి నందిని బేకరీ ప్రసాద్ 500 రూపాయలు, తాళ్లపూడి మారుతి సూపర్ మార్కెట్ సంపూర్ణ శ్రీనివాస్ 500 రూపాయలు ఆర్థిక సహాయం ,నాయుడు అన్న 500 రూపాయలు, సత్తిష్ అన్న 1000 రూపాయలు .ఆర్థిక సహాయం అందించిన దాతలు అందరికీ అబెద్నెగో ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి అబెద్నెగో, ప్రభాస్, తొర్లపాటి రాజీవ్, అనపర్తి రాజు పాల్గొన్నారు.

సూర్య



## సినీ నటుడు మోహన్ బాబు... మీడియాపై దాడికి సిపిఐ ఖండన

### సినీ నటుడు మోహన్ బాబుపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి


**నంద్యాల టౌన్ డిసెంబర్ 11 సూర్య న్యూస్** హైదరాబాదులోని ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు వారి కుటుంబ సమస్యలపై కుమారులు విష్ణు మనోజ్ మధ్య ఇంటి వద్ద



జరిగిన సంఘటనలో టీవీ9 మీడియా విలేకరులపై అమాను షంగా దాడి చేసి కొట్టడం దుర్మార్గమైన చర్యని వెంటనే ప్రముఖ సినీ మోహన్ బాబుని అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు ఇంటి సమస్య గత కొద్దిరోజులుగా ఇరు రాష్ట్రాలలో చేస్తున్నదని దీనిపై వివరణ కోసం ఆయన ఇంటి వద్దకు ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులందరూ నివాసనానికి వెళ్లితే వారిపై అమానుషంగా మైకులను గుంజి మైకులతోనే దాడులు చేయడం దుర్మార్గమైన చర్యని కుటుంబ సమస్య ఉంటే బయటపడకుండా ఇంట్లోనే సమస్య పరిష్కరించాలని బయటపడ్డాక వివరాల కోసం విలేకరులు వస్తారని అది తెలియని మూర?ంగా ప్రవర్తించిన సినీ నటుడు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

## ఘనంగా 19 వార్డులో మౌలాలి స్వామి పిర్ల జార్తులు

**నంద్యాల డిసెంబర్ 11సూర్య న్యూస్** పట్టణంలోని 19వ వార్డు లో ఘనంగా మౌలాలి స్వామి పిర్ల జార్తులులను నిర్వహించిన కమిటీ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరైన 19



వార్డు ఇన్చార్జ్ కోడూరు జగదీష్ వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం "మౌలాలి స్వామి పిర్లజార్తులు" ఘనంగా జరుపుకోవడం .చాలా. సంతోషకరమైన విషయం అని కులమత లకుఅతీతంగా జరుపుకునే పండుగ ఏదైనా ఉంది అంటే అది మన వార్డు లో"మౌలాలి స్వామి పిర్ల జార్తులు""లే అని తెలియజేశారు,అలాగే వార్డు లో ప్రజలందరూ కూడా మౌలాలిస్వామి"వారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లుతెలిపారు,ఆ స్వామివారి ఆశీస్సులు తో నా వంతు సహాయ సహకారాలు. ప్రతి సంవత్సరం అందిస్తూనే ఉంటానని పేర్కొన్నారు ఈ సంవత్సరం మనందరి ప్రియతమ నాయకుడు జిల్లా ప్రధాన కార్యదర్శి %చీఎం% ఫిరోజ్ అన్న సహకారం కోరగా 20,000/? రూపాయలను విరాళంగా ఇచ్చి గొప్ప మనసును చాటుకున్నారు %చీవీం% ఫిరోజ్ అన్న 19వ వార్డుపై ప్రత్యేక దృష్టి ఉందని అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం సహాయ సహకారాలు ఫిరోజ్ ఆన్న తరఫున ఉండాలని19వ వార్డు ప్రజలతరఫునప్రత్యేకధన్యవాదాలుతెలియజేస్తున్నాం.టీడీపీ %డ% జనసేన నాయకులు నాగార్జున, శ్రీకాంత్, సుధాకర్, కిరణ్,నాగభూషణం,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### క్రిస్మస్ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు దుప్పట్లు

## నూతన సంవత్సరపు క్యాలెండర్స్ పంపిణీ

**దుత్తలూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు నెల్లూరు రూరల్ కలుజుమిట్ట కాలనీ, శ్రీరామ కాలనీ




మరియు బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పల్లాపల్లి, వడ్డీ పాలెం గ్రామము నందు నివసిస్తున్న గిరిజనులకు దుప్పట్లు మరియు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ మేరకు పాస్టర్ యోహాను, పాస్టర్ ప్రభుదాసు,చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందు వలన పేదలకు దుప్పట్లు పంపిణీ చేయాలని ఈఎంసీ ఫౌండేషన్ వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా వారి ఆలోచన మేరకు వారికి దుప్పట్లు, చీరలు మరియు 2025వ నూతన సంవత్సరపు క్యాలెండర్స్ అందజేయడం జరిగింది. అనంతరం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రీస్తు జన్మదినాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, దేవుని కృపను బట్టి పేదల పట్ల వారి అవసరతల నిమిత్తం ప్రతి నిత్యం దేవుని పాదాలచెంత ప్రార్థిస్తూ ఆయన దయ వల్ల ఈ సేవా కార్యక్రమాలు ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో పాస్టర్ యోహాను, పాస్టర్ ప్రభుదాసు, బ్రదర్ డ్యానీ బాబు, బ్రదర్ రవి పాల్గొన్నారు.

### గుమ్మనూరు ఈశ్వర్ చేతుల మీదుగా...

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

**పామిడి డిసెంబర్ 11 సూర్యా న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పామిడి మండలం పాళ్యం గ్రామం బోయ శేఖర్ ఆహ్వానం మేరకు బుధవారం పర్యటించారు.




అనంతరం బోయ శేఖర్ మాట్లాడుతూ యువనాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు మరో రెండురోజులు ఉండగా గుమ్మనూరు ఈశ్వర్ మీద అభిమానం తో పాళ్యం గ్రామ విద్యార్థులకు భోజనం చేసే ప్లేట్స్ మరియు గ్లాసులు చేశారు ఇలాంటి నాయకుడు రాబోయే రోజుల్లో రాష్ట్ర నాయకుడి పేరు తెచ్చుకొని త్వరలో అందరికి సేవ చేయాలనేది మా కోరిక అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ నాపై ఇంత అభిమానం చూపినందుకు ఈ జన్మకు తీర్చలేని ఎందుకంటే అతి తక్కువ సమయంలో ఎమ్మెల్యేగా గెలిపించిన ఘనత గుంతకల్ నియోజకవర్గం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టపగలే మోసం చేస్తున్న గ్యాస్ ఏజెన్సీ..!

### సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్న ఏజెన్సీలు..!

**పామిడి డిసెంబర్ 11 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎక్కడ అవినీతికి తావు లేకుండా ప్రజలకు ఉచిత సిలిండర్లు పంపిణీ చేయాలని ఆదేశిస్తే అందులో కూడా గ్యాస్ ఏజెన్సీ వారు మోసం చేస్తూ హోటల్ వారికి. వత్తాసు పలకడం పలుఅనుమానాలు తావిస్తోందని గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే సామాన్యుడు గ్యాస్ బుక్ చేసిన వెంటనే ఐదు రోజుల నుండి ఆరు రోజులు పడుతుందని గ్యాస్ ఏజెన్సీ ఆటో వారు చెబుతారు ఏమి బుక్ చేయకుండా హోటల్ యాజమాన్యం వారు నిబంధనలకు విరుద్ధంగా పెద్ద సిలిండర్ల బదులు చిన్నసిలిండర్ హోటల్ వారు ఇదేవ్యంగా వాడుతున్న హోటల్ యాజమాన్యం వారికి మాత్రం ఫోను కొడితే చాలు హోటల్ ముందరే సిలిండర్ వాలిపోతుంది ఎందుకంటే 200 రూపాయలు సిలిండర్ పై అధిక ధర





తీసుకొని పంపిణీ చేస్తారు ఎవరైనా మాకు గ్యాస్ రాలేదని అడిగితే ఆటో డ్రైవర్ మాత్రం మాకేమీ తెలియదు మీరు గ్యాస్ ఆఫీసుకు వెళ్లి అడగండి ఎవరు మమ్మల్ని అడగడానికి అని వీధి రౌడీల ప్రవర్తిస్తున్నారు దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం 871 గ్యాస్ సరఫరా చెయ్యాలి ఆటో చార్జీలు 20 కిలోమీటర్ లోపల ఉచితంగా సరఫరా చేయాలని ఆదేశిస్తే వారి ఆదేశాలకు తుంగలో తుక్కేసి నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా సిలిండర్ కి 50 నుంచి నూరు రూపాయలు లగేజ్ తీసుకుంటున్న మీరు ఎందుకు ఇంతడబ్బులు తీసుకొని ప్రజలకు ఇబ్బందులకు ఏం చేస్తున్నారని అడిగితే మీ ఇష్టం ఉంటే తీసుకోండి లేకపోతే లేదు యదేచ్ఛంగా చెప్పడం గమనారహం.ఇంత జరుగుతున్న ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ల అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడమే గాక ఆటో డ్రైవర్ తో కలిసి కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారని పలు అనుమానాలకు తావిస్తోంది ఇప్పటికైనా గ్యాస్ సంబంధించి అధికారులు తనిఖీ చేసి అధిక బాదుగులు తీసుకుంటున్నారు వచ్చే శీర్షికలో అధిక డబ్బులు తీసుకున్న పేరుతో సహ ముద్రించిమని మహిళలు తెలియజేశారు.

## వైసీపీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**జగ్గయ్యపేట డిసెంబర్11 సూర్యన్యూస్** ఈ నెల 13న వైసీపీ ఆధ్వర్యంలో జరుగునున్న "అన్నదాతకు అండగా వైఎస్సార్సీపీ" కార్యక్రమానికి సంబంధించి స్థానిక వైసీపీ



కార్యాలయంలో బుధవారం పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరావు,పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్,కనకదుర్గమ్మ అమ్మవారి డైరెక్టర్ నంబూరి రవి, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, వక్ బోర్డు కార్యదర్శి, షేక్ రఫీ (జుబేర్ ), మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్,పింగళి నరసింహరెడ్డి, మన్నే అప్పారావు, కన్నమాల శామ్యూల్, పఠాన్ పిరోజ్ ఖాన్, ఉపేంద్ర రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సాగునీటి ఎన్నికల దిశ నిర్దేశ చేసిన బీటెక్ రవి

**పులివెందుల డిసెంబర్ 11 సూర్య న్యూస్:** ఈ నెల 14తేది న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించబోయే సాగునీటి సంఘం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గంలోని 7మండలాల NDA కూటమి నాయకులకు, కార్యకర్తలకు పులివెందుల నియోజ కవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, నాయకులకు కార



కర్తలు తో ఎన్నికల ప్రణాళిక గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వేముల మండలం ఇన్చార్జి పార్థసారథి రెడ్డి, వేంపల్లి మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి లింగాల మండలం ఇంచార్జ్, దేవి రెడ్డి సంజీవరెడ్డి, లింగాల మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి మరి కొంతమంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కావలి వైఎస్ఆర్సిపి

### 13న జరిగే రైతు ధర్నా జయప్రదం చేయండి

**కావలి డిసెంబర్ 11సూర్య న్యూస్** తరలిరండి రైతు సమస్య పై పోరాడుదాం అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు..డిసెంబర్ 13 నా జరుగు రైతు ధర్నా ని జయప్రదం చెయ్యాలని కార్యకర్తలకు



నాయకులకు పిలుపునిచ్చారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతు సంఘాల సోదరులు వైఎస్ఆర్సిపి నాయకులు నిరసన వ్యక్తం చేసిన అనంతరం కలెక్టర్కు వినతి పత్రం అందజేసే కార్యక్రమం ఉందని తెలిపారు. బుధవారం కావలి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రైతులను విస్మరించిందని అన్నారు అలాగే రైతు సమస్యలపై పోరాడేందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నలుమూలల జిల్లాల నియోజకవర్గాల మండలంలోని రైతులందరూ కలిసి కలెక్టర్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేయించి తన అనంతరం వినతి పత్రం అందజేస్తారని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులకు అందిన సబ్సిడీపై ఆయన వివరించారు అలాగే నేడు రైతులు సబ్సిడీకి విత్తనాలు దొరక క పంట నష్టాలను వెయ్యక ప్రభుత్వం అవలంబిస్తున్న దాగుడుమూతలపై ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. అలాగే ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నారుమళ్ల దెబ్బతిని రైతులెన్నో ఇబ్బంది పడుతున్నారని వారికి సబ్సిడీ ద్వారా మెరుగైన విత్తనాలను అందజేయాలని డిమాండ్ చేశారు .

### హెూటల్ అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల టౌన్ డిసెంబర్ 11సూర్య న్యూస్** నంద్యాల స్థానిక చామ కాలువ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నంద్యాలలో ఇలా నూతనంగా హోటల్లో రెస్టారెంట్ లు ప్రారంభించడం చలో శుభ సూచకమని వ్యాపార రంగంలో విప్లవాత్మకమైన మార్పుతో నంద్యాలలో నూతన హంగులతో హైదరాబాదును తలపించేలా అన్ని సౌకర్యాలతో అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించడం సంతోషమని తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన బిల్లుల

## బకాయిలు చెల్లించాలి

### మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్

**ప్రొద్దుటూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన బిల్లుల బకాయిలు చెల్లించాలిస్థానిక మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష మాట్లాడుతూ సెప్టెంబరు నుండి నవంబర్ వరకు నేటికీ మూడు నుంచి నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బిల్లులు మరియు గౌరవ వేతనాలు అందలేదు,వీరికి గౌరవ వేతనం నెలకు 3000 చెల్లిస్తున్నారు. ఎక్కడికైనా రోజుకు కూలీకి వెళ్లిన మధ్యాహ్నం వరకు 300 రూపాయలు వస్తాయి. కానీ మా పరిస్థితి ఇటు ప్రభుత్వం పని వదులుకోలేక ఇటు కూలిపనికి వెళ్లలేక కుటుంబాలను పోషించుకోలేక అవస్థలు పడుతున్నామని ప్రస్తుతం మార్కెట్లో నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి మార్కెట్లో అప్పు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది అని ఏజెన్సీ వారు వాపోతున్నారు. కావున జిల్లా కలెక్టర్ గారు స్పందించి తక్షణమే బిల్లులు చెల్లించి వారిని ఆదుకోవాలని మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సంస్థ ద్వారా విన్నవిస్తూ కోరుతున్నాము. పట్టణ అధ్యక్షులు, షేక్ హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్,కార్యదర్శి మహమ్మద్ రఫీ,మీడియా కార్యదర్శి అస్లాం, సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## టమాటాకు మద్దతు ధర కల్పించాలి

### ఏఐకేఎంఎస్ జిల్లా సత్యన్న డిమాండ్

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 11 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సత్యన్న టమాటాకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు రాత్రి, పగలు కష్టపడి పంటలు



పండించి వాటికి గిట్టుబాటు నష్టపోతున్నారని, వారి నష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక దళారుల చేతుల్లో మోసపోతున్నారని, దళారుల నుండి రైతులను రక్షించి వారికి గిట్టుబాటు ధర కల్పించాలని తెలిపారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బాలరాజు, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పలుకుబడితో ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడు..!

### గౌతమి ఇంజనీరింగ్ కాలేజ్ పై కలెక్టర్ ఫిర్యాదు చేస్తున్న రాష్ట్ర మాల మహానాడు రామోజీవర్గం

**ప్రొద్దుటూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** స్థానిక మండలం పెద్ద పెట్టి పల్లె గ్రామంలో ఉండే గౌతమి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కాలేజీ నడుస్తున్నది గతంలో కరెంటు పర్మిషన్ లేకుండా గ్రామంలో ఉండే ట్రాన్స్పారం ద్వారా అక్రమమైన పద్ధతిలో కరెంటు వాడుకుంటూ అధికారుల దృష్టికి పోయిన తర్వాత తొలగించడం జరిగినది రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గౌతమి ఇంజనీరింగ్ కాలేజీకి పంచాయతీ అప్రూవల్ గాని లేదు 1o2, 1–3, 1o4 బిల్డింగులు కట్టి ఉన్నారు. అంతటి ఇంజనీరింగ్ కాలేజ్ బిల్డింగ్లకు ఎలాంటి. ప్రభుత్వానికి పన్ను చెల్లించకుండా తన రాజకీయ పలుకుబడితో ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడు. ఇదే కాకుండా ఆ కాలేజీకి సంబంధించి సరైనటువంటి లెక్చరర్లు లేరన్నరు.ప్రాక్టికల్ లెక్చరర్లు లేరు, స్టూడెంట్స్ వాపోతున్నారు. ఇదే కాకుండా 1o4 లో విద్యార్థినిలకు హాస్టల్ వసతి కలదు. విద్యార్థులకు సరైన సెక్యూరిటీ లేదని విద్యార్థినిలు భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో గౌతమి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకుంటూ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినది. ప్రొద్దుటూరు ప్రింట్ మీడియా సోషల్ మీడియాలో యాజమాన్యం వారి హత్య చేసి ఉన్నారని కోర్టు కొనసిందన్నరు . ప్రశ్నించిన వారిని నేను పెద్ద రౌడిని నేను కాలేజ్ ఏసినపుడు టైములో రాడికల్ ను జైలు కి కూడా పోయి వచ్చాను. నాకేమీ జైలు కొత్త కాదు మీ అంతు చూస్తానని బెదిరిస్తూ ఉంటాడు. ఆ కాలేజ్ యజమాన్యం మీద అనేక ఆరోపణలు ఉన్నవి అయినా గాని అధికారులు పట్టించుకోవడం లేదు వీటి పైన సమగ్ర విచారణ జరిపి నిజా నిజాలు తేల్చి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారము ఆ బిల్డింగ్ ఉన్నదా లేదా 1–4 అపార్ట్మెంట్ కడితే కచ్చితంగా సెల్లార్ ఉండాలని ప్రభుత్వ నిబంధనలు. అయితే అక్కడ సెల్లార్ లేదు. ఎక్కడి ఎక్కడ నుంచో దూర ప్రాంతాల నుండి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థినిల పట్ల యాజమాన్యం వారు వేదింపులకు గురిచేసే అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థిలను భయపెట్టి వారు బయటికి చెప్పుకోలేక తిరిగి వెనక్కి పోవలేక నరకయాతన పడుతున్నారని కొంతమంది అక్కడ ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఏ విషయమునైనా బయటికి రాకుండా తన పలుకుబడితో తల్లిదండ్రులను భయపెట్టి బయటకు పోకుండా చేస్తున్నారు. ట్రైనింగ్ పేరుతో ఇతర రాష్ట్రాలకు విద్యార్థినీలను పంపించి అక్కడ కంపెనీ వారితో ఒక్కొక్క విద్యార్థినికి నెలకు 10 వేల చొప్పున తీసుకొని కంపెనీలలో విద్యార్థినీలను వెట్టిచాకిరి చేయిస్తున్నాడు.. విషయం బయటపడకుండా విద్యార్థినీలను బెదిరించి మ్యానేజ్ చేస్తున్నారని విద్యార్థినీలు వాపోతున్నారు. వెంటనే కాలేజ్ పరిమిషన్ రద్దుచేసి అంతేకాకుండా ఎన్ని బిల్డింగ్లకు ప్రభుత్వ పన్ను చెల్లిస్తూ ఉన్నారు 1–4 కె చెల్లిస్తున్నారా లేదా కొన్ని వాటికి చెల్లిస్తున్నారా పూర్తి విచారణ జరిపి చట్టకరమైన చర్యలు తీసుకోవాలిసిందిగా రాష్ట్ర మాలమహానాడు రామోజీ వర్గం కోరారు.

# ఘనంగా గీతా జయంతి మహోత్సవం

## రాష్ట్ర స్థాయి భగవద్గీత పఠన పోటీలు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్ :** గీతా జయంతి పురస్కరించుకుని పూజ్య స్వామినీ శివ దర్శనానంద సరస్వతీ మాతాజీ వారి ఆధ్వర్యంలో , భగవద్గీత మొదటి అధ్యాయం - అర్జున విషాద యోగః పఠన పోటీలు రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది విద్యార్థులకు నాలుగు గ్రూపులు ఏ బి సి డి లుగా విభజించి నిర్వహించడం జరిగినది.పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు జోనల్ స్థాయిలో మరియు జోనల్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీలు గీతా జయంతి సోమవారం ప్రొద్దుటూరు నందు నిర్వహించడం జరిగినది.






ఈ కార్యక్రమంలో మాతాజీ వారు మాట్లాడుతూ భగవద్గీత పుస్తకం అందరికీ అందాలన్నదే ప్రథమ సంకల్పం అని, గీతా జ్ఞానం కుటుంబ సభ్యులకు అందించాలని అన్నారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులకు ఏకాగ్రత పెరుగుతుంది, మనిషి జీవితం ఆదర్శం కావటానికి పునాదులు ఏర్పాటు అవుతాయని అన్నారు. మనిషి ఆదర్శవంతమైన మరియు ఆనంద వంతమైన జీవితానికి కావలసిన జ్ఞానాన్ని అర్జునుల ద్వారా మనకు అందించారు అని అన్నారు.దాదాపు వెయ్యి మంది పైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ట్రస్ట్ భక్తులు కలిసి భగవద్గీత మొదటి అధ్యాయం పారాయణం చేశారు.తరవాత 2025వ సంవత్సరము క్యాలెండర్ మాతాజీ చేతుల మీదుగా ఆవిష్కరించి భక్తులకు పంపిణీ చేశారు. రాష్ట్ర స్థాయి భగవద్గీత పఠన పోటీలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు నాలుగు గ్రూపులలో ఒక్కొక్కరికి ?10,000 క్యాష్ ప్రైజ్, మెమోంటో మరియు మెడల్ , ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు నాలుగు గ్రూప్ లలో ఒక్కొక్కరికి ?6,000 క్యాష్ ప్రైజ్, మెమోంటో మరియు మెడల్, మాతాజీ చేతుల మీదుగా బహుకరించారు.

## దర్గా ప్లాట్లలో జోరుగా....

# అక్రమ నిర్మాణాలు..!

### ప్లానింగ్ సెక్రటరీ టు బిల్డింగ్ ఇన్స్పెక్టర్ వయా సిటీ ప్లానర్..!

### అవినీతి మత్తులో టౌన్ ప్లానింగ్ ఉద్యోగులు..!

**విజయవాడ డిసెంబర్ 12 సూర్య న్యూస్** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ లో అవినీతి మత్తులో ప్లానింగ్ సెక్రటరీ, బిల్డింగ్ ఇన్స్పెక్టర్, సిటీ ప్లానర్ ఉండటంతో ఇక అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలు అడ్డుకోవడం అనేది జరగడం లేదు ఎవరికి తోచినట్టుగా వారు నిర్మాణాలు చేసుకుంటున్నారు, 41 వ డివిజన్ ప్రాంతంలో ప్లానింగ్ సెక్రటరీ అక్రమ నిర్మాణాలను నిరోధించాల్సి ఉండగా బిల్డింగ్ ఇన్స్పెక్టర్ తో చేతులు కలిపి, సిటీ ప్లానర్ టౌన్ ప్లానింగ్ నిద్రవస్థ లో ఉండడంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఈ అవినీతి మత్తులో ప్రసాదాలు స్వీకరించే అధికారిగా పేరు తెచ్చుకున్న తాధికారి ఎంతెంత ప్రసాదాలు తీసుకొస్తారని





బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ను అడుగుతున్నారు, ఆ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ దర్గా ప్లాట్లకు వచ్చి ఇక్కడ ఎంత అవినీతి జరుగుతుంది, దొరికిన అవినీతిలో కొంత వాటాని ఆ ప్రసాదాలు అధికారికి మరి కొంత మిగిలినది తన జేబులోకి వేసుకుంటున్నారని విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న 41వ డివిజన్లో దర్గా ప్లాట్ల అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారు చెప్తున్నారు. ఇక్కడ ఉండే ప్లానింగ్ సెక్రటరీ బుల్లెట్ ఎప్పుడు దిగింది తన సంగతి ఏంటని హీరో సినిమా నటుడు మహేష్ బాబు లాగా మాట్లాడుతున్నారు, ఈ అక్రమ నిర్మాణాలపై ఎవరికి కంట్రోల్ లేకుండా పోయింది ఇది ఈ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు వ్యవహారం. దర్గా ప్లాట్ లో నిర్మించిన అక్రమ నిర్మాణంలో జరిగిన కిరికిరి... ఆ షెడ్డు కు అసలు ప్లాన్ ఏ లేదు.. మరో కథనంలో మీ ముందుకు..

### సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న

## ఎంపీపీ దాసరి సునీత, కమిటీ కన్వీనర్ వైద్యాధికారి ఇందిరా ప్రియదర్శిని

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 11 సూర్య న్యూస్** కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆసుపత్రి సలహా మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ డి. సునీత హాస్పిటల్ కమిటీ చైర్మన్ హాజరయ్యారు .అలాగే కమిటీ కన్వీనర్



వైద్యాధికారి ఇందిరా ప్రియదర్శిని ఎమ్ పి టి సి మెంబెరైన ఎర్రినాగమ్మ హెచ్ డి ఎస్ సమావేశం నందు అందరి సమక్షంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు వచ్చు అవసరమైన గర్భవంతులందరికి ఐరన్ సుక్రోజ్ కలుపుటకు 100 ఎమ్ ఎల్ బాటల్స్ 1000 బాటిల్స్ ని ఎంపీపీ సునీత అభ్యర్తన మేరకు సమాకూర్చడం జరిగింది. అలాగే కమిటీ కన్వీనర్ వైద్యాధికారి డా ఇందిరాప్రియదర్శిని విజయభాస్కరరెడ్డి కామాక్షి మహిళా సర్పంచ్ మరియు వైద్యాసిబ్బంది అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు నిర్వహించు ఆరోగ్య కార్యక్రమాలు ఉచిత కంటి పరీక్షలు,ఉచిత కాన్పులు,ఉచిత ల్యాబ్ పరీక్షలు, ఉచిత స్కానింగ్ ల గురించి తెలుసుకున్నారు. తరువాత ఆసుపత్రి సలహా మండలి కి వచ్చిన నిధులు, వాటి వివరాలు, మరియు భవిష్యత్తులో ఏవిధంగా రోగులకు సేవలు అందించాలో ఇక్కడ సౌకర్యాలు ఏమేమి కావాలో సవివరంగా చైర్మన్ కి వివరించడం జరిగింది. అలాగే వైద్యాధికారి అందరి సమక్షంలో ఎర్రినాగమ్మ కృతజ్ఞతలు తెలిపారు. సునీత స్పందిస్తూ ఇక్కడికి వచ్చు రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించడానికి నావంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉందని, సిబ్బంది కూడా చురుకుగా ఉన్నారని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది అయిన పర్వీన్ ,సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర కుమార్,సూపెర్వైసర్ శ్రీదేవి, ఫార్మసిస్టు శ్రీధర్ , ల్యాబ్ టెక్నీషియన్ కరుణాకర్,మరియు.మంజుల, స్టాఫ్ నర్స్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుష్ ఉచిత యోగ శిక్షణా తరగతులు ప్రారంభం

**నంద్యాల డిసెంబర్ 11 సూర్య న్యూస్ :** పట్టణం లో శ్రీనివాస్ నగర్ మున్సిపల్ పార్క్ లో గల ఆయుష్ యోగ







కేంద్రం నందు 13.12.2024 శుక్రవారం నుండి 1%ర్% బ్యాచ్ ఉదయం 5:20 నుండి 6:40 వరకు,2%అం% బ్యాచ్ 6:45 నుండి 7:45 వరకు ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభమగునని నిర్వాహకులు ఖండే ఆనంద్ గురూజీ పత్రిక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ గురూజీ మాట్లాడుతూ,ఈ శిక్షణాకాలంలో సూర్య నమస్కారములు, విభాగ ముద్ర ప్రాణాయామములు, ఆసనములు,క్రియలు, ఎక్సర్సైజులు,ధ్యానమునేర్పబడునుఅనితెలిపారు. గ్యాస్ ట్రబుల్, అల్సర్, అసిడిటీ ,మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు,కండరాల నొప్పులు, అరికాళ్ళ మంటలునొప్పులు, సైనస్ సమస్య, బ్యాక్ పెయిన్, బిపి, షుగర్, ఒబిసిటీ ఇలా అనేక రకాల సమస్యలతో హాజరైన వారిని, వారి వారి సమస్యలు తెలుసుకుని మూడు లేక నాలుగు భాగాలుగా విభజించి వారికి తగ్గ ఆసనాలు, క్రియలు అనుభవజ్ఞులైన మాస్టర్లను ఏర్పాటు చేసి చేపించబడును అన్నారు యోగాతో పాటు జిమ్ము ,మసాజ్ ,స్టీమ్ బాత్,ఆకు ప్రెజర్ కూడా ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు, దీర్ఘకాలికంగా అన్ని రకాల జబ్బులతో మరియు ఒబేసిటీతో బాధపడుతున్న వారికి శరీరం ప్రక్షాళన కొరకు ప్రకృతి సిద్ధమైన పళ్ళ రసాలు, కూరగాయల రసాలు, మొలకెత్తిన గింజలు, కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ మొదలగునవి రుచిగా శుచిగా, పోషక విలువలునశించకుండా అందించబడునని తెలిపారు. ఉదాహరణకు గ్యాస్ ట్రబుల్, అల్సరు అసిడిటీతో బాధపడేవారికి జలదౌతిక్రియ సైనస్ బ్లాక్ ట్యాన్ మంగు సమస్య ఉన్నవారికి జలనేతి.సూత్రనేతి క్రియ మలబద్ధకము పైల్స్ ఫిస్టులా ఫిషర్స్ సమస్య ఉన్నవారికి శంఖ ప్రఖ్యాల్నక్రియ చర్మవ్యాధులకు వస్త్రదౌతి క్రియ, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత ధ్యానంలో పట్టు సాధించుటకు త్రాటకము ఇలా అన్ని రకాలక్రియలతోపాటుప్రాణాయామము ఆసనాలు వారి వారి సమస్యలు తెలుసుకుని నివారణ కొరకు అన్ని విధాల ఏర్పాటు చేయడమైనది అని తెలిపారుక్రింద కూర్చోలేని వారికి బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేయడమైనది తెలిపారు. హాజరైన సభ్యులకు వారి సమస్యను తెలుసుకుని వైద్య పరీక్షలు నిర్వహించి శిక్షణ ఇవ్వబడునన్నారు,ఈశిక్షణకాలంలో ఆసక్తి ఉన్నవారికి కోలాటం, చెక్కభజన, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆనందలహరి మొదలగునవి కూడా నేర్పబడునుఅని తెలిపారు. ఈ శిక్షణాకాలంలో సంపూర్ణ ఆరోగ్యంగా జీవించుటకు నీటి నియమాలు, ఆహార నియమాలు మొదలగునవి తెలుపుతూ సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతయుతంగా జీవించుటకు వ్యక్తిత్వ వికాస యోగ శిక్షణను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారుపేరు నమోదు చేసుకొనుటకు మరియు మరిన్ని వివరములు కొరకు 9989983673,9704019363 కు ఫోన్ చేయగలరు కావున నంద్యాల మరియు చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ కూడా కుటుంబ సమేతంగా హాజరై సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు శిక్షణకు హాజరు కాదల్చినవారు వస్తున్నప్పుడు యోగ మ్యాటర్ లేదా వాటర్ బాటిల్ పెన్ను నోట్ బుక్ తీసుకొని ఐదు నిమిషాలు ముందుగా హాజరు కావలసిందిగా కోరారు.

# భజన బృందాల ఆధ్వర్యంలో గీతాయాత్ర

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** తిరుపతి అన్నమయ్య కళాక్షేత్రం బి.టీ కాలనీ నుండి గీత యాత్ర ర్యాలీ భజన బృందాలు కోలన్న ,చెక్కభజనలు, ప్రముఖ పుణ్యక్షేత్రా లలో ప్రతినిత్యము భజనలు జరగాలని భజన బృందాల గురువులకు వేతనాలు ఇవ్వాలని రూములు భోజనం వసతి రాను పోను బస్సుల ఖర్చులు ఇవ్వాలని 365 రోజులు క్షేత్రాలలో భజనలు జరగాలని ప్రధాన డిమాండ్లతో అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయ్ శంకర్ స్వామి జై భారత్ వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాలుగు రాష్ట్రాల నుండి భజన బృందాల సోదర సోదరీమణులు పెద్దలు, మహిళలు ,వృద్ధులు రావడం అనంతపురం జిల్లా





సత్య సాయి జిల్లా నుండి, కసాపురం శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి భజన బృందాల అధ్యక్షులు తలారి పరుశురాముడు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో భజన కోలన్న చెక్కభజనలు బృందాల సభ్యులు పాల్గొని అనంతరం తలారి పరశురాముడు మాట్లాడుతూ... ఈ ప్రధాన డిమాండ్లతో పాటు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతోనే జన్మించిన తాళ్లపాక అన్నమయ్య ఆయన నిరంతరం నిత్యం వెంకటేశ్వర స్వామి గోవింద నారాయణ హరినామాలు ఎంతో ప్రసిద్ధి చెందిన కీర్తనలు అందించిన అన్నమయ్య వారికే తిరుపతిలో గుర్తించడం లేదు తిరుపతిలో అన్నమయ్య ఇల్లు కూల్చినారు వారే తాళ్లపాక అన్నమయ్య ఇంటిని పునర్ నిర్మించాలని అన్నమయ్య విగ్రహాలను ప్రతి జిల్లాలలోనూ ఏర్పాటు చేయాలని,కార్యక్రమంలో తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నుండి పెద్ద సంఖ్యలో భజన బృందాలు వేలాదిగా తరలిరావడం ఫిబ్రవరి 22 తేదీలోగా ఈ న్యాయమైన కోరికలు తీర్చాలని లేకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయశంకర్ స్వామి వారు తిరుపతి కార్యాలయ అధికారి ఈవో కలిసి వినతి పత్రంఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భజన బృందాలు కోలన్నలు చెక్కభజనల అధ్యక్షులు మహిళలు ఓంశాంతి ప్రసాద్, వీరేష్ ,ఆదినారాయణ, నరసయ్య, వీరభద్రయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి ప్రణాళిక పై 2 రోజుల శిక్షణ కార్యక్రమం

**రుద్రవరం డిసెంబర్ 11సూర్య న్యూస్** గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ 12,13, వ తేదీలలో మండల పరిషత్ సమావేశ భవనంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణ



కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, సర్పంచులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న

# ప్రతిభను గుర్తించాలి

**ఆత్రేయపురం డిశంబర్ 11సూర్య న్యూస్ :** దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహించాలని, వీరిపట్ల మనం చూపించే ప్రేమ, అభిమానం వారికి ఎంతో మానసిక ధైర్యాన్ని ఇస్తుందని మండల ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్.వి. రామన్ అన్నారు. మండల విద్యాశాఖాధికారలు వరప్రసాద్, పొచ్చ సాహెబ్ ఆధ్వర్యాన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన




ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భవిత సెంటర్ లో సిబ్బంది ఈ పిల్లల పట్ల చూపిస్తున్న శ్రద్ధ ఎనలేనిదని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవ చేయడం అన్నిటికన్నా ఎంతో ఉత్తమ సేవ అన్నారు. మాములుగా బాగున్న పిల్లలకు సేవ చేయడం వేరని, ఇలాంటి దివ్యాంగ పిల్లలకు సేవ చాలా కష్టతరమైనదన్నారు. దివ్యాంగుల పట్ల వివక్ష చూపరాదని, ప్రోత్సాహిస్తే వారు కూడా అన్ని రంగాల్లో రానిస్తారని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ముదునూరి వెంకటరాజు అన్నారు. జిల్లా ఏ ఎల్.ఎస్. కో ఆర్డినేటర్ డి. రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ ను గుర్తించి ప్రోత్సాహించాలని, తల్లిదండ్రులు ఈ విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని, శ్రద్ధగా చదివించేందుకు ప్రయత్నం చేయాలని జిల్లా ఏ.ఎల్.ఎస్. కో ఆర్డినేటర్ రమేస్ అన్నారు. ఆత్రేయపురంలో నాన్ భవిత ఉప కేంద్రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లొల్ల లో ఉన్న సెంటర్లో 24 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారని, వీరు కాకుండ 10 మంది హెూంబేస్డ్ విద్యార్థులకు ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, హెూమ్ బేస్డ్ స్టడీ అందిస్తున్నామని, ప్రతి మంగళ వారం ఫిజియో థెరఫీ నిర్వహిస్తారన్నారు. దాతల సహకారం ఎంతో ధైర్యాన్నిస్తోందన్నారు. దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు దాతలు తమ వితరణ అందించిన వారిని అభినందించారు.

### సౌదీ అరేబియాలో నర్సింగ్ ఉద్యోగావకాశాలు కోసం

# దరఖాస్తులు కొరబడు చున్నవి

**పాడేరు డిసెంబర్ 11సూర్య న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ),యూసఫ్ ఎంటర్ప్రైజెస్ సంయుక్త ఆధ్వర్యంలో బీఎస్సీ నర్సింగ్ చదివిన వారికిసౌదీ అరేబియాలో నర్సింగ్ ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు జిల్లా నైపుణాభివృద్ధి సంస్థ అధికారిణి పి.రోహిణీ మంగళవారం ఓప్రకటనలో తెలిపారు.18 నుంచి 40 ఏళ్లలోపు వయసుగల అభ్యర్థులు ఈ నెల 15 లోగా దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. నెలకు రూ. 78 వేల నుంచి రూ. 89 వేలు, బెనిఫిట్ మెడి కల్ ఇన్సూరెన్స్, ఇతర అలవెన్స్ ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 9988853335, 9949927899 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# ఉచిత ఇసుకలో ప్రభుత్వ ఆదేశాలకు తూట్లు

### మామూళ్ల మత్తులో జోగుతున్న రెవెన్యూ అధికారులు..!

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్ :** నందిగామ నియోజకవర్గం వీరుల పాడు మండలం నందలూరు గ్రామంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా జరుగుతున్న అధికారులు అటువైపు వెళ్లేందుకు కూడా సాహసించలే కపోతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా జెసిబి తో టాక్టర్లకు లోడు చేస్తూ ఇసుకను పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న అంటి ముట్టనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్రాక్టర్లకు కూలీలతో ఇసుకను లోడ్ చేయాలి దానికి విరుద్ధంగా నాయకులు ఏటిలో జెసిబిని ఏర్పాటు చేసి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. బయట వ్యక్తులకు ఇసుక కావాలంటే నందలూరు గ్రామంలో ట్రాక్టర్ కు 200 రూపాయలు కప్పం కట్టాలి. కప్పం చెల్లించకుంటే ట్రాక్టర్ లో ఇసుక అన్లోడ్ చేయాల్సిందే.ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలుపరిచేందుకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది.పల్లెల్లో ప్రజల



అవసరాలకు అనుగుణంగా ఉచితంగా ఇసుకను తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ప్రభుత్వ అనుమతులను ఆసరాగా చేసుకుని నందలూరు, గ్రామంలో నాయకులు చెప్పిన వారికి ఇసుక అనుమతులు మంజూరు చేస్తున్నారు.వారి ఆదేశాలను ఎవరైనా బేకాతర్ చేస్తే ట్రాక్టర్ యజమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కూలీలకు 400 చెల్లిస్తే 200 రూపాయలు కప్పం తనకు చెల్లించాలని సదరు నాయకులు హుకుం జారీ చేసున్నట్లు సమాచారం.కప్పం కట్టక పోతే ట్రాక్టర్లో ఇసుకను అదే రీచ్ లో వారు అన్లోడ్ చేయిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం తమకు ఏమీ తెలియదు అన్న చందాన వ్యవహరించడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాలలో అక్రమార్కుల ప్రమేయం లేకుండా నిజమైన అవసరా లున్నవారు ఇసుకను ఉచితంగా తీసుకువెళ్లేలా చర్యలు చేపడతారో లేదో వేచి చూడాలి.

# ఘనంగా గీతా జయంతి

**హిందూపురం డిసెంబర్ 11సూర్య న్యూస్ :** శ్రీ కృష్ణ పరమాత్ముడు మానవ జాతికి అమూల్యమైన భగవద్గీతను బోధించిన రోజునుమనం గీతా జయంతిగా



జరుపుకుంటామని ఆచార్య శివ స్వామి తెలియచేశారు. బుధవారం పట్టణంలోని సత్యనారాయణ పేట శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా గీతా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య శివ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా భగవద్గీతనుచదవడం అలవాటు చేసుకోవాలని ,ఎందుకంటే ఎంతటి దుర్మాగుడినైనా మంచి మనిషిగా, మహాత్ముడిగా తీర్చిదిద్దే శక్తి భగవద్గీతకు ఉందన్నారు.మనలో ఉండే దైవత్వాన్ని ఎలా తెలుసుకోవాలో బోధించే అద్భుతమైన జ్ఞానం భగవద్గీతలో ఉంది.అంతేకాదు..భగవద్గీత మన జీవితంలో ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది..మీ జీవితం సుఖ సంతోషాలతో ఉండాలంటే భగవద్గీతను చదవండి.మీరు మీ కోపాన్ని,అహంకారాన్నిజయించాలంటే గీతను చదవండి.ధ్యానం అంటే ఏమిటో,యోగం అంటే ఏమిటో తెలియాలంటే గీతను చదవాలని భక్తులకు సూచించారు.మీలో నిజమైన భక్తి కలగాలంటేగీతను చదవండి.మీ పై మీకు నమ్మకం కలగాలంటే గీతను చదవండి.మన సనాతన హిందూ ధర్మంగొప్పతనం తెలియాలంటే గీతను చదవాలన్నారు.ఇలా భగవద్గీత వల్ల మనకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి.కాబట్టి మన హిందువులందరూ భగవద్గీతను ఇంట్లో పెట్టుకుని చదవడం అలవాటు చేసుకోవాలన్నారు.అప్పుడే మన సమాజం మన దేశం బాగుపడుతుంది. ఈ కార్యక్రమం హెూమ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరే రమేష్ , రిటైర్డ్ సీరికలక్చర్అధికారి దేవాంగం శంకరప్ప , ఏలూరు రమేష్, రవి ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి ,అంజన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ బాబు పై క్రిమినల్ కేసులను
# నమోదు చేయాలి

**జర్నలిస్టుల పై దాడులు అరికట్టాలి జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి**

**ఆలూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్ :** వార్త కవరేజ్ కు వెళ్లిన జర్నలిస్టుల పై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆలూరు టివి 9



రిపోటర్ కోటి డిమాండ్ చేశారు. హైదారాబాద్ లోని మోహన్ బాబు ఇంటి వద్ద కవరేజ్ కు వెళ్లిన టీవీ 9 రిపోర్టర్ పై మోహన్ బాబు దాడి చేసిన ఘటన ను తీవ్రంగా ఖండించారు. బుధువారం ఆలూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. మీడియాతో మాట్లాడుతూ జల్ పల్లి లోని మోహన్ బాబు ఇంటి వద్ద గొడవ జరుగుతుందని సమాచారం రావడం తో మీడియా ప్రతినిధులు వెళ్ళడం జరిగిందన్నారు. అక్కడ జరుగుతున్న గొడవను కవర్ చేస్తున్న టీవీ9 రిపోర్టర్ మైక్ లాక్కొని కొట్టడం వల్ల రిపోర్టర్ తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. నటుడిగా, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మోహన్ బాబు కుటుంబంలో జరుగుతున్న గొడవలకు సహనం కోల్పోయి రిపోర్టర్ల మీద దాడి చేయడం దారుణమన్నారు. కుటుంబ సమస్యను సరిదిద్దుకోలేక జర్నలిస్టుల పై ప్రతాపం చూపించడం ఏంటని ప్రశ్నించారు. వార్తలను కవర్ చేస్తే జర్నలిస్టుల పై దాడులు చేయడం ఫ్యాషన్ అయిపోయిందని మండిపడ్డారు. జర్నలిస్టుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్ లో జర్నలిస్టుల పై దాడి చేయాలంటే భయపడే విధంగా చట్టాలు చేయాలని, అప్పుడే జర్నలిస్టుల పై దాడులు అవుతాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు.తీసుకురావాలని కోరారు. అలాగే మోహన్ బాబు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆలూరు తాలూకా అధ్యక్షులు సూరి, దానియల్, సూర్య వెలుగు గోపాల్,రామ్మోహన్, ముని స్వామి, గోపాల్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ భూ సమస్యలు పరిష్కరించింది కే
# రెవెన్యూ సదస్సులు

**మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు**

**తుగ్గలి డిసెంబర్11సూర్య న్యూస్** రైతాంగానికి సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామస్థాయిలో







రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని మా జీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు అ న్నారు. బుధవారం చెన్నంపల్లి గ్రామంలో రెవెన్యూ గ్రామ సదస్సు తహసిల్దార్ కే.రమాదేవి ఆధ్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరా ముడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో రైతులకు సంబం ధించిన భూములను కబ్జా చేసేందుకు అనేక చట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం అలాంటి చట్టాలను రద్దు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం అధికారులు రైతులు తెలియజేసిన భూ సమస్యలన్నింటిని పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చి ప్రజలకు సేవ చేయాలని ఆయన తెలిపారు. తహసిల్దార్ కే.రమాదేవి మాట్లాడుతూ రైతాంగ భూ సమస్యలు తమ పరిధిలో ఉన్న అన్నిటిని పరిష్కరిస్తామన్నారు. తాము పరిష్కరించడం లేని సమస్యలను ఆర్డిఓ,కలెక్టర్,కోర్టు కు వెళ్లి రైతులు వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. రైతులు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారము లేదా ఎండార్స్ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు,సర్వేర్ సుధాకర్, వీఆర్వోలు కృష్ణారెడ్డి ,లక్ష్మి,టిడిపి నాయకులు మా భాష,అక్బర్ బాషా,రాజేంద్ర గౌడ్,కోటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మాను మచ్చ వచ్చిన పొగాకు తోటలకు. రెడా మిల్ గోల్డ్ పిచికారి చేయాలి: శాస్త్రవేత్త మహేష్

**గోపాలపురం డిసెంబర్ 11 సూర్యన్యూస్:** వర్జినియ పొగాకు మొక్క దశలో కాండము నల్లబడి మాను మచ్చ, ఎదుగుదలలేని వర్జినియా పొగాకు తోటలను, సి టి ఆర్ ఐ శాస్త్రవేత్త హెచ్ ఎస్ .మహేష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల నిర్దేశించి వాదాలకుంట రోడ్డు లోని పొగాకు తోటలో రైతులతో మాట్లాడుతూ వాతావరణంలోని పలు వర్ష ప్రభావ మార్పులతో నేలల్లో ఉన్న క్రిమి కీటకాల ప్రభావం వలన ఈ తెగులు వ్యాప్తి చెందిందని ఆయన తెలిపారు. సహజంగ వర్జీనియా పొగాకు తోటలకు ఎండతో కూడిన వాతావరణం అనుకూలమైందని ఆయన తెలిపారు. ఈ ఏడాది పలు తుఫానులు నెలకొన్న పరిస్థితుల రీత్యా పొగాకు తోటలు ఎదుగుదల లోపించిందన్నారు. ఇప్పటికే మండలంలోని వాదాలకుంట గ్రామానికి చెందిన రైతు ఉండవల్లి రాజు సుమారు 27ఎకరాల పొగాకు తోటలను ఎదుగుదల లోపించిన కారణం చేత దున్నివేయటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలకు ఎదుగుదల నిలిచిన పంట పొలాలలోని మొక్కలను చూపించారు. మరి కొంతమంది



రైతులు, పొగాకు తోటలు దున్ని రీ ప్లాంటేషన్ వేసేబాటలో ఉన్నారని, పలువురు రైతులుఆవేదనను వ్యక్తం చేశారు. వర్జినయ పొగాకు తోటలకు పెట్టుబడులభారం అధికంగా ఉన్నప్పటికిని మెట్ట ప్రాంతంలో పొగాకు సేద్యమే, ప్రధాన వాణిజ్య పంటని, తమకు సరైన గిట్టుబాటు ధర కల్పించే పంట అనివర్జినీ య పొగాకు సాగుకు ముందుకు వచ్చి సాగు చేస్తున్నామని అన్నారు. స్పందించిన సిటిఆర్ఐ శాస్త్రవేత్త మహేష్ రైతులతో ప్రస్తుతం మబ్బులతో, వర్షంతో కూడిన వాతావరణం ఉన్నందున ఈ తెగులు విస్తరింపకుండా ఉండేందుకు, రెడామిల్ గోల్డ్ ఎకరానికి అరకేజీ పిచికారి చేసి సమస్య ఉన్న మొక్కల వద్ద స్ప్రే చేసినట్లయితే తెగులు విస్తరింపకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రవేత్తలు సూచించిన సూచనల మేరకు ఎరువులు పురుగుమందులు వాడాలని సూచించారు .ఈ కార్యక్రమంలో గోపాలపురం వేలంకేంద్రం ఆక్షన్ సూపర్నెంట్ అమల్ డి సామ్, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ కె.ఆర్ మీనా, ఫీల్డ్ ఆఫీసర్ కీర్తి కుమార్, గోపాలపురం వేలంకేంద్రం రైతు సంఘం అధ్యక్షుడు విల్లూరి రాంబాబు, రైతులు దుగ్గిరాల రాంబాబు, జుజ్జువరపు అన్నవరం, సత్యనారాయణ, మొగలపు కేశవరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా వైఎస్ఆర్ సిపి" ర్యాలీ
# విజయవంతం చేయాలి

**జడ్పిటిసి నీలం భాస్కర్**

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 11 సూర్య న్యూస్** రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న "అన్నదాతకు అండగా వై.యస్.ఆర్.సీ.పీ"



ర్యాలీని విజయవంతం చేయుటకు ప్రతి ఒక్క కార్యకర్త తరలిరావాలని కోరారు. గత ప్రభుత్వంలో జగనన్న, రైతన్నలు దండగ అనుకున్న వ్యవసాయాన్ని పండగలా మార్చారు, కానీ కూటమి ప్రభుత్వం రైతన్నలను విస్మరిస్తు, రైతన్నలకు ఇస్తానన్న అన్నదాత సుఖీభవ పథకం క్రింద పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20,000 కూడా మొండి చేయి చూపించారని, వరి, వేరుశనగ, మొక్కజొన్న, ఇతర పంటలకు కనీస మద్దతు ధర కలిపించాలని, తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతన్న పక్షాన పోరాటానికి మాజీ సియం శ్రీ వై.యస్ జగనన్న పిలుపు మేరకు, , డిసెంబర్ 13 వ తేదీన జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు రైతులతో ర్యాలీగా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని, ఈ ర్యాలీకి రైతులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, పెద్ద కొండయ్య, చంద్రమోహన్, శ్రీనివాస్ రెడ్డి, ఎర్రి స్వామి, లక్ష్మీనారాయణ, పూలరంగ, సాయి, రవి, నిమ్మల భాస్కర్, రామాంజనేయులు, పెద్దన్న పాల్గొన్నారు.

# సుస్థిర లక్ష్యాలపై శిక్షణా తరగతులు

**హిందూపురం డిసెంబర్ 11సూర్య న్యూస్** మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర లక్ష్యాలపై శిక్షణా తరగతులకు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది సర్పంచులు అన్ని



శాఖల సిబ్బంది హాజరయ్యారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో జరిగిన కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు గ్రేడ్-1 నుండి గ్రేడ్ గ్రామ పంచాయతీ సర్పంచులు, సచివాల యాల వి.ఆర్ ఒలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సరస్వతి మాట్లాడుతూ తమ తమ పరిధిలోని శాఖలకు సంబంధించిన సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అన్ని రంగాలలో సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యమములో ఈవో ఆర్డివో కెంచరాయప్ప ,బీరేపల్లి పంచాయితి కార్యదర్శి ప్రహ్లాద ,ఆర్.డబ్ల్యూ.యస్ ఏ.ఈ.వేణు,ఐ.సి.డి.యస్ తరపున సూపర్ వైజర్ జయమ్మ, ఎ.పి.యం. వెలుగు రామాంజనేయులు, యం.పి.హెచ్.ఇ.ఓ(వైద్య శాఖ) తరపున మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతను నట్టేటా ముంచిన
# కూటమి ప్రభుత్వం

**13న కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన**

**పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక**

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 11 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్ నందు గల పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి



పిలుపు మేరకు ఎమ్మిగ నూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక "అన్నదాతను నట్టేటా ముంచిన కూటమి" ప్రభుత్వంపై రైతులతో కలసి రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ సీపీ 13 తేదీన కలెక్టర్ల కార్యాలయాల ముందు తలపెట్టిన నిరసన కార్యక్రమం యొక్క పోస్టర్లను విడుదల చేశారు మీడియా సమావేశంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక మాట్లాడుతూ అన్నదాతా సుఖీభవ అంటూ ఏడాదికి రూ.20వేలు ఇస్తామంటూ రైతులతో ఓట్లేయించుకుని వారిని దగాచేసి పచ్చి మోసం చేసిందని ఖరీఫ్ ముగిసింది, రబీ వచ్చింది అయినా అన్నదాత సుఖీభవ పెట్టుబడి సహాయం అందక రైతులు గగ్గోలు పెడుతున్న బడ్జెట్లో రూ.10,700 కోట్లు పెట్టాల్సి ఉండగా దాని ప్రస్తావనే లేదనిజగనన్న హయాంలో ఏటా క్రమం తప్పకుండా డా" వైయస్సార్ రైతు భరోసా కింద మేనిఫెస్టోలో ఏడాది రూ.12,500 పెట్టింది కాని మరో వేయి పెంచి ఏడాదికి రూ.13,500 చెప్పిన దానికంటే మిన్నగా ఐదేళ్లలో 53.52లక్షల మందికి రూ.34,288 కోట్ల పెట్టుబడి సహాయం ఇచ్చి గొప్పగా జగనన్న అమలు చేశారని.జగన్ హయాంలో 75 కేజీల బస్తా కనీస మద్దతు ధర రూ.1725లు కాని బాబు పాలనలో రూ.1300ల లోపే రూ.400ల మేర నష్టపోతున్న రైతులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో దళారీల సిండికేట్గా మారి రైతులను దోచుకుంటున్నారు తెలిపారు.

## బికెఎస్ సచివాలయం -4కు..
# ఇంటర్ నెట్ ప్రింటర్ రిపేర్ చేయించండి :సీపీఎం

**బుక్కరాయసముద్రం డిసెంబరు 11 సూర్య న్యూస్** ప్రజల యొక్క సమస్యలను తక్షణ పరిష్కారం కోసము సచివాలయ వ్యవస్థ అందులో సిబ్బందిని నియామకముతో పాటు కంప్యూటర్లు ప్రింటర్





ఇన్వర్టర్ ఫర్నిచర్ అందుబాటులోకి తెచ్చారు అయితే వాటి నిర్వహణ గ్రామపంచాయతీ లకి అప్ప చెప్పడం జరిగింది బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని నాలుగో సచివాలయంలో ఇంటర్నెట్ సదుపాయం లేక సిబ్బంది తమ వైఫైలు ద్వారా నెట్టును ఉపయోగిస్తున్నారు దీనికి తోడు సరైన సిగ్నల్ లేకపోవడం వలన సేవలు ఆలస్యం అవుతున్నాయి ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలని అనేక దఫ దఫాలుగా సిపిఎం పార్టీ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు అయినా సమస్య పరిష్కారం కాలేదు ప్రింటర్ చెడిపోయి చాలా రోజులవుతున్నది. దీనివల్ల కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు స్టూడెంట్లకు సంబంధించిన ఫైవ్ స్టెప్ వాల్యుయేషన్, మ్యారేజ్ సర్టిఫికేట్ లాంటి సమస్యలు తీర్చడానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కంప్యూటర్ రిపేరింగ్, ప్రింటర్ రిపేర్ చేయించడానికి పంచాయతీ కార్యదర్శి చొరవ చూపాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్ కుల్లాయప్ప, సిపిఎం సీనియర్ నాయకులు వి శివారెడ్డి, మండల కమిటీ సభ్యులు సి నాగేంద్ర, నెట్టికంటయ్య సంజీవరెడ్డి, డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

**ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసులు**

**హిందూపురం డిసెంబర్ 11సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ట్రూఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ ఛార్జిలను పెంచి పేద, మధ్యతరగతి సామాన్య ప్రజలపై 9,412 కోట్ల రూపాయలు భారాలు మోపుతు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణంలోని ఆర్ ఎస్ పి కార్యాలయంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి అధికారంలోకి రాగానే 5 నెలలకే రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. అలాగా ఆధానితో విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఆదానీ లాభాల కోసం కేంద్రంలో బిజెపి కూటమి ప్రభుత్వం పరితపిస్తున్నాయన్నారు.ప్రజల ప్రయోజనాలు ప్రక్కన బెట్టి ఆధానీ కోసం పాటు పడటం రాష్ట్ర ప్రజలకు శాపమని తెలిపారు.2000 సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు షరతులకు లొంగి విద్యుత్ సంస్కరణలలో భాగంగా నేడు విద్యుత్




భారాలు భరించక తప్పడం లేదని తెలియజేసారు . ఆనాడే వీటికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు అన్ని కలసి విద్యుత్ భారాలకు వ్యతిరేగంగా విద్యుత్ మహా ఉద్యమం ఉవ్వెత్తున సాగింది.ప్రభుత్వం కాల్పులలో రామక్రిష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలను బలికొన్నది. ఆ ఉద్యమం ఫలితంగా కొన్ని సంవత్సరాలపాటు విద్యుత్ చార్జీల పెంపు జోలికి వెళ్లలేదన్నారు. ప్రపంచబ్యాంక్ సంస్కరణ వేగం తాత్కాలికంగా తగ్గింది. ఈ 24 ఏళ్ల కాలంలో కేంద్రంలో రాష్ట్రంలోనే వివిధ పార్టీలు ప్రభుత్వాలు చాపకింద నీరులాగా విద్యుత్ రంగంలో ప్రమాదకర విధానాలను అమలు చేసువస్తున్నాయని పేర్కొన్నారు. కావున పెదలపై, రైతులపై మోపే విధ్యుత్ బారాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేయాలనీ పిలుపునిచ్చారు ,ఉత్తరప్రదేశ్ లో కూడా ఆ రాష్ట్రంలో కూడా విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు ,నాయకులు వెంకటేశులు, శ్రీరాములు, నరేంద్ర, భాస్కర్, కేశవ,చరణ్, అనిల్ పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పడమాళ్ళమ్మ చెరువును అభివృద్ధి చేస్తా

### చైర్మన్ రాజేశ్వరి

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 11 సూర్య న్యూస్** పడమాళ్ళమ్మ చెరువును అభివృద్ధి చేస్తానని ఆ చెరువు చైర్మన్ రాజేశ్వరి అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు



మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఏకగ్రీవంగా చైర్మన్ కే రాజేశ్వరి, వైస్ చైర్మన్ ముని కృష్ణయ్య, కమిటీ సభ్యులు విశ్వనాథరెడ్డి, రామచంద్రయ్య, బాలాజీ, సావిత్రిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వరి మాట్లాడుతూ పడమాలమ్మ చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. చెరువుకు అనుసంధాన నీటి కాలువలను ఏర్పాట్లు చేయడం వల్ల వర్షపు నీటితో చెరువు నిండి ఆయకట్టదారులకు వ్యవసాయ పంటలను పండించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. చెరువులు లేని ఊరు కరువుతో ఉంటుందన్నారు. అలాంటి చెరువులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రజలందరి సహకారంతో మరింత అభివృద్ధితో ముందుకెళ్తామని అన్నారు. ఎన్నికలకు తమకు సహకరించిన ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు వారు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంత చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ సహదేవ రెడ్డి, నాగిరెడ్డి, సురేంద్ర, రమణారెడ్డి,మునిరామయ్య, ముద్దు కృష్ణయ్య బాలాజీ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నీటి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

### జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి గా

## అవకాశం ఇవ్వడం స్వాగతిస్తున్నాం

### రాజకీయాలలో జవాబుదారీతనం అవసరం



**ఆలూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి గా అవకాశం కలిపించడం స్వాగతిస్తూ జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఐ.టి కోఆర్డినేటర్ బోయ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో జనసైనికులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఐ.టి కోఆర్డినేటర్ బోయ రంజిత్ కుమార్ మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు బాగుండాలంటే రాజకీయ జవాబుదారీతనం అవసరం అన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృదిలో ముందు ఉన్నాయని అన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

**రుద్రవరం డిసెంబర్ 11 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి అక్షయ జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు




ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో గత నవంబర్ లో తిరుపతిలో జరిగిన బేస్ బాల్ అండర్ 14 క్రీడలలో అక్షయ విద్యార్థిని పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ నెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో బిలాస్ పూర్ లో జరిగే పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థిని , వ్యాయామ ఉపాధ్యాయుడు సేక్షావలిని పలువురు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.

### జాయినింగ్ లెటర్ అందుకున్న

## వేల్పుల నందిని..

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్** ఇటీవల సింగరేణి జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగానికి ఎంపికైన సుజాతనగర్ మండలం అంబేద్కర్ నగర్



కు చెందిన ఆటో డ్రైవర్ కుమార్తె వేల్పుల నందిని మొన్న పెద్ద పల్లి లో జరిగిన యువ వికాసం సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాన్ని తీసుకుని ,బుధవారం నాడు సింగరేణి హెడ్ ఆఫీస్ నుండి భూపాలపల్లి పోస్టింగ్ లెటర్ అందుకున్నారు. కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా మైనింగ్ పూర్తిచేసే ఈ సంవత్సరం ఆగస్టు నెలలో రాసిన రాత పరీక్షలలో మెరుగైన ఉత్తీర్ణతో రిజర్వేషన్ లేకుండా ఓపెన్ కేటగిరిలో ఉద్యోగాన్ని నందిని పొందారు. పోస్టింగ్ లెటర్ అందుకున్న సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందటం ఆనందంగా ఉన్నదని మైనింగ్ కోర్స్ ఎంచుకున్నప్పుడు ఆడపిల్లలు మైనింగ్ చేయడం ఏంటని చాలామంది ఎద్దేవా చేసేవారని అలాంటివి ఏమి పట్టించుకోరాదని మా అమ్మ నాన్న సూచన స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగానని, దానికి మా అన్నయ్య తోడ్పాటు ఎంతో ఉన్నదని తెలిపింది. మమ్ములను ఉన్నత స్థితిలో చూడాలనుకుని మా నాన్న ఆటో నడుపుతూ మమ్ములను చదివించే తన కష్టాన్ని చూసి ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలని నిర్ణయించుకున్నానని ఆ నిర్ణయమే నా విజయానికి కారణమైందని అన్నారు. విద్య లేని దేశ మహిళలకు విద్యను అందించిన సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే దంపతులకు అలాగే నాకు విద్యను బోధించిన నా ఉపాధ్యాయులకు కృతజ్ఞ రాలునై ఉంటానని, ఆ విద్యను హక్కుగా మాకు రాజ్యాంగంలో పొందుపరిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాన్ని అనుసరిస్తానని నందిని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు మండల ప్రజలు అభినందిస్తూ ఆమెకు ప్రశంస శుభాకాంక్షలు తెలిపారు, తమ కాలనీ ఆడపిల్ల చదువు ద్వారా ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందినందుకు గర్వంగా ఉన్నదని అంబేద్కర్ నగర్ ప్రజలు పేర్కొన్నారు.

# కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్షా సమావేశం

### వైద్యుల, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే సత్యానందరావు

### ఏరియా ఆసుపత్రి నుండి సి హెచ్ సి గా అర్హత తగ్గించడంపై గత ప్రభుత్వ తీరుపై ఆవేదన

**ఆత్రేయపురం డిశంబర్ 11 సూర్య న్యూస్ :** కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ రోజు సమీక్షా సమావేశం



నిర్వహించారు.ముందుగా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్,ఎక్స్ రే పరికరాలను ప్రారంభించారు. ఆసుపత్రి ఆవరణలో పరిస్థితులను పరిశీలించిన ఆయన తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు.ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను, ఇతర వ్యర్థాలను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు.రోగులు ఉన్న వార్డులలో పరిశుభ్రతను పరిశీలించి అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వైద్య సహాయం అందటం పైనా,సిబ్బంది సేవలపైనా ఆరా తీశారు. సమీక్షా సమావేశం అనంతరం సత్యానందరావు మాట్లాడుతూ తక్షణ వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని వైద్యుల కొరతను తీర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.పూర్తి స్థాయిలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.నీటి కొరత తీర్చడం కోసం తక్షణమే అవసరమైన సామర్థ్యంతో బోరు మరియు మోటారును సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటాం అని చెప్పారు.అవుట్ పేషెంట్ విభాగం వద్ద క్యూ లైన్ ఎక్కువగా



ఉంటుందని వారికి కనీస వసతి లేదని దృష్టికి వచ్చిందని అందుకోసం అవుట్ పేషెంట్ విభాగం ఎదురుగా ఓపెన్



షెడ్డును తక్షణమే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఆసుపత్రి ఆవరణలో కాలం చెల్లిన భవనం శిథిలావస్థకు చేరడంతో దానికి కూల్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కొన్ని గదులకు కిటికీ తలుపులు లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను కూడా తీరుస్తామని ప్రస్తావించారు.విశ్రాంతి భవనం నిరుపయోగంగా ఉంచొద్దని ఉపయోగపడే రీతిలో



భవనం వినియోగించుకోవాలని ఆసుపత్రి సూపరిండెంట్ కు సూచించారు.ఏరియా ఆసుపత్రి నుండి సి హెచ్ సి గా అర్హత తగ్గించడంపై గత ప్రభుత్వ తీరుపై ఆవేదన తన హయాంలో 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశానని మరలా 50 పడకల ఆసుపత్రి నుండి ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేశానని గుర్తు చేశారు.కానీ గత ప్రభుత్వ తీరుతో ఏరియా ఆసుపత్రిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అర్హత తగ్గించడం జగన్, అప్పటి ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అని అన్నారు.మరలా ఏరియా ఆసుపత్రిగా మార్చడానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సత్యానందరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు,పాలూరి సత్యానందం, వాసంశెట్టి సత్యనారాయణ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అక్రమ మద్యం కేసులో....

## ముద్దాయికి జైలు శిక్ష

**గోరంట్ల డిసెంబర్ 11 సూర్య న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమ మద్యం తరలిస్తున్న కేసులో ముద్దాయికి శిక్షణ విధిస్తూ పెనుకొండ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి



బుజ్జప్ప తీర్పును వెల్లడించినట్లు గోరంట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గోరంట్ల మండల పరిధిలో 2021 నవంబర్ 18 న కార్ణటక రాష్ట్రం నుండి శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం మండలం, ముద్దులకుంట్లపల్లి గ్రామనికి చెందిన ఎం.వెంకటేష్ అక్రమంగా మద్య తరలిస్తుండగా అప్పటి గోరంట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయ నాయక్ సిబ్బంది ముద్దాయిని పట్టుకొని గోరంట్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు. పెనుకొండ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారని, గోరంట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ ఆధ్వర్యంలో కోర్టు పిసి కే.భాస్కర్ సాక్షులను కోర్టు నందు ప్రవేశపెట్టగా ఎపిపి శామల వాదనాలతో నేరం రుజువు కావడంతో ఫస్ట్ క్లాస్ జుడిషియల్ మెజిస్ట్రేట్ జడ్జి బుజ్జప్ప ముద్దాయి అయిన ఎం వెంకటేష్ కి,11.12.2024 తేదీన మూడుసంవత్సరాల జైలుశిక్ష, 201000 రూపాయల జరిమాన విధించినట్లు గోరంట్ల పోలీసు ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ తెలియజేశారు.

## సుస్థిరత అభివృద్ధి లక్ష్యంగా పని చెయ్యండి

**అల్లూరు డిసెంబర్11 సూర్య న్యూస్** అల్లూరు మండలం లో అన్ని గ్రామ పంచాయతీలలో సుస్థిరత అభివృద్ధి లక్ష్యాలు పూర్తిస్థాయిలో సాధించడానికి మరియు ఆ లక్ష్యాలు






సాధించడానికి అవసరమగు గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడానికి కొరకు ఉద్దేశించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ అబ్జర్వర్ శ్రీ రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే గ్రామ పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకొని గ్రామాలను ఆరోగ్య పంచాయతీలుగా, మహిళా స్నేహపూర్వక పంచాయతీలుగా మరియు బాలల స్నేహపూర్వక పంచాయతీలుగా తీర్చిదిద్దాలని తెలిపారు. గ్రామంలో పేదరిక నిర్మూలన జీవనోపాదుల కల్పన వంటి సంకల్పాలతో, ప్రణాళికలతో గ్రామపంచాయతీలు ముందుకు సాగాలని కావలి డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీమతి మాధవీలత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కుమారి దర్శిగుంట శశిరేఖ, ఎంపీడీవో శ్రీ రజనీకాంత్, విస్తరణ అధికారి శ్రీ పెంచల వీరేంద్ర ఆయా గ్రామ సర్పంచులు మరియు సచివాలయ సిబ్బంది, మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎమ్మిగనూరు డీఎస్పీ





**గోనెగండ్ల డిసెంబర్ 11 సూర్య న్యూస్ :** గోనెగండ్ల పోలీస్ స్టేషన్ను ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు తనిఖీ చేపట్టారు. స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధులకు సంబంధించిన విషయాలు సీఐ గంగాధర్ను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ మాట్లాడుతూ.. సబ్ డివిజనల్ పరిధిలో వార్షిక తనిఖీలో భాగంగా రావడం జరిగిందన్నారు. సిబ్బందికి విధులకు సంబంధించిన విషయాలపై పోలీసు సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ ఆర్థిక సహాయముతో డిగ్రీ కాలేజీ నందు

## భూమి పూజ చేసిన రోటరీ క్లబ్ ప్రెసిడెంట్



**నాయుడుపేట డిసెంబర్ 11 సూర్య న్యూస్** నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ ఆర్థిక సహాయంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కాలేజ్ నందు





రేకుల షెడ్డు కి భూమి పూజ చేయడం జరిగింది. నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పసల జయ రాజగోపాల్ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్, కృష్ణారావు, రామ చంద్రారెడ్డి, టెంకాయ కొట్టి భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమా రోటరీ క్లబ్ తరఫున విద్య, వైద్యం, స్త్రీ సంక్షేమం అభివృద్ధి ప్రధానంగా చాలా కార్యక్రమాలు చేస్తున్నామనిఈ కార్యక్రమాల నిరంతరం కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదానము కార్యక్రమం మరియు ఆర్థిక సహాయం

**తాళ్లపూడి డిసెంబర్ 11 సూర్య న్యూస్ :** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో జైకిసాన్ వృద్ధాశ్రమంలో ప్రేమ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు . వేగేశ్వరపురం గ్రామానికి చెందిన మాస భత్తుల ప్రేమ్ కుమార్ యొక్క పుట్టినరోజు సందర్భంగా దేవరపల్లి మండలంలోని జై కిసాన్ వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి అబెద్నెగో, మాసబత్తుల ప్రేమ్ కుమార్, ఆదర్స్, డాక్టర్ చిన్నమ్ సునీల్, సుభాజీ, తరుణ్ పాల్గొన్నారు మరియు గజ్జరం గ్రామం అగ్ని ప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన వేములూరి భాగ్యం అమ్మ గారి కుటుంబమునకు వారికీ అవసరమైనవి కొనడానికి దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఆర్థిక సహాయం పంపిన దాతలు కేతా కుమారి అక్క 1000 రూపాయలునా స్నేహితుడు 1000 రూపాయలునెల్లూరు సుబ్బారెడ్డి అన్న 300 రూపాయలుతాళ్లపూడి దుర్గాప్రసాద్



అన్న 200 రూపాయలుతమ్ముడు 300 రూపాయలు , దేవరపల్లి మాస్టర్ 300 రూపాయలు జంగారెడ్డిగూడెం హరి నాగ్ 500 రూపాయలు మొత్తం 3600 రూపాయలు అందించడం జరిగింది కావున ఫంక్షన్ కి కానీ , బర్త్డే మరియు పెళ్ళిరోజుల్లకు అన్నదానము నిర్వహించాలి అంటే



ఈ క్రింద ఇచ్చిన మా నెంబర్ని అనగా 93910 89381 అనే నంబర్ ను కాంటెక్ట్ చేయవలసిందిగా కోరుచున్నాము అని దేవోక్తి చిడిపి సోషల్ సర్వీసెస్ కమిటీ తెలిపారు.

సూర్య
గురువారం 12 డిసెంబర్, 2024

# సుశీలమ్మ చేతివంట అమోఘం

**మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికురాలు అందుగల సుశీలకు ఘన సన్మానం**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్యాహ్న బోజన ఏజెన్సీ కార్మికరాలు ఆదూరి సుశీలను పాఠశాల



యాజమాన్యం బుధవారం ఘనంగా సన్మానించి సత్కరించింది. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లెపాక శ్రీనివాసరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విజయలక్ష్మి లు సుశీలను దుశ్సాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కార్మికురాలు సుశీల గత రెండు దశాబ్దాలుగా మద్యాహ్న బోజన ఏజెన్సీ కార్మికరాలు గా విద్యార్థిని విద్యార్థులకు రుచికరమైన బోజనం వండి పెట్టి పిల్లలు ఆకలి తీర్చిన మహనుబావురాలిని కొనియాడారు.భవిష్యత్తులో కూడా సుశీల పిల్లలకు మంచి రుచికరమైన నాణ్యమైన బోజనం పెట్టాలని కోరారు. సుశీల సేవలు విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, సత్యవతి, శ్రీదర్ పలువురు ఉపాద్యా యులు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కండె రమణయ్య ఉత్తర క్రియల్లో పాల్గొన్న

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**వింజమూరు డిసెంబర్ 11 సూర్య న్యూస్** వింజమూరు మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కండే రమణయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు.



ఆయన ఉత్తర క్రియలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని కండే రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఏ లోకంలో ఉన్న పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, గూడా నరసారెడ్డి, గణప సుదర్శన్ రెడ్డి, ఏగినేని శ్రీనివాసులు, వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, ఇతర టిడిపి నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కార్యాలయంలో....

# రెండు రోజుల శిక్షణ తరగతులు

**ఎంపీడీవో అల్లా బకాష్**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్** ముఖ్య కార్యనిర్వాణా అధికారి, జిల్లా ప్రజా పరిషత్ ఆదేశాల మేరకు చిప్పగిరి మండలంలోని మండల కార్యాలయంలో రెండు



రోజులపాటు మండల స్థాయి అధికారులకు సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు మరియు సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు ఉంటాయని ఎంపీడీవో అల్లా బకాష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 25 ఆర్థిక సంవత్సరం గాను లోకలైజేషన్ ఆఫ్ సుస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ పై నేటి నుండి రెండు రోజులపాటు ఉన్నతాధికారుల ఆదేశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కనుక మండలంలోనీ మండల స్థాయి అధికారులు అందరూ, అన్ని గ్రామాల సర్పంచులు, గ్రేడ్ 1 నుండి గ్రేడ్ 6 వరకు పంచాయతీ కార్యదర్శి లందరూ మరియు సచివాలయ సిబ్బంది ఈ శిక్షణ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలన్నారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు అందరూ తమ తమ పరిధిలోని సర్పంచులు సచివాలయ సిబ్బందికి అందరూ తప్పకుండా హాజరయ్యే విధంగా చూసుకోవాలని, శిక్షణ తరగతులకు హాజరు అవ్వవలసిన ప్రతి ఒక్కరూ కూడా ఆధార్ కార్డు మరియు ఆధార్ లింక్ చేయబడిన మొబైల్ ఫోన్ కచ్చితంగా తీసుకురావాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై...

# తండ్రిపై కేసు నమోదు

**చిలకలూరిపేట డిసెంబర్ 11సూర్య న్యూస్** రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో పేట మండలం పసుమర్రు గ్రామ కాపురస్తురాలైన గుంజి ఆదిలక్ష్మి అను ఆమెను




అనుమానంతో తన భర్త అయినా నాగరాజు సుత్తితో తల మీద మరియు ముఖంపై కోట్టగా తీవ్ర రక్త గాయాలు కావడంతో ఆమెను వారి పిల్లలు చూసి చిలకలూరిపేట లోని కొమ్మినేని హాస్పిటల్ కి తీసుకొని రాగా అక్కడ డాక్టర్ ప్రధమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కొరకు గుంటూరు పంపడం జరిగినది. సదరు విషయం గురించి వారి కుమారుడైన గుంజి నవీన్ గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట రూరల్ ఎస్సై జి. అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

# పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు అరెస్ట్

**తూర్పుగోదావరి/ సీతానగరం డిసెంబర్ 11 సూర్య న్యూస్:** కాటవరం గ్రామంలో స్థానిక ఎస్సై కి సమాచారం రావడంతో వారి సిబ్బందితో కాటవరం లంక పొలాల్లో పేకాట




ఆడుతున్న ఆరుగురు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 4850/– రూపాయలు స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినారు.కోర్టులో హాజరుపరిచయమన్నారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు భేష్”

**మెరుగైన వైద్య సేవలు మరియు నెలకి నూటికి పెరిగిన ప్రసవాల సంఖ్య**

**సంక్లిష్టమైన ఆపరేషన్లకు కేరాఫ్ అడ్రస్ గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 11 సూర్య న్యూస్** పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లో గతంతో పోలిస్తే వైద్య సేవలు మరింత మెరుగయ్యాయని ఇందుకు జాతీయస్థాయి %చీూూూ% సర్టిఫికేషన్ రావడమే ఉదాహరణ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో సేవలు మెరుగు పడటానికి కృషిచేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్ మరియు వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. గత నెలలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగి 100 వరకు చేరుకోవటం, ఖరీదైన సంక్లిష్టమైన మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించటం, రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న 60 ఏళ్ల మహిళకు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు విశేష కృషి చేసిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ సరళ, డాక్టర్ సోమరాజు దొర మరియు డాక్టర్ శైలేష్ కుమార్ లను ప్రత్యేకంగా



అభినందించారు. ఇప్పటికే రూ.78 లక్షలు ఎమ్మెల్యే డిఎంఎఫ్టీ ఫండ్ తో ఆసుపత్రికి కావలసిన సామాగ్రిని కొనుగోలు చేయుటకు టెండర్లు పిలవగా, ఆసుపత్రిలో మహిళా శక్తి క్యాంటీన్ , ఓపెన్ జిమ్ త్వరలో ఏర్పాటు కానున్నాయి. ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించడంలో ఎటువంటి సహాయం కావాలన్నా తానున్నాను అని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంవో సోమరాజు దొర మరియు నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల మేలు కోసం... రాష్ట్రం బాగు కోసం...

# సమష్టిగా పని చేద్దాం

**పాలసీలు బలంగా చేసినా, అమలు చేసే బాధ్యత మీపైనే ఉంది**


**గత పాలకులు వ్యవస్థలను నాశనం చేశారు...గత ప్రభుత్వ హయాంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల తీరు చూస్తే ఆశ్చర్యంగా ఉండేది**

**గాడిలో పెట్టేందుకే మాకు సమయం సరిపోతోంది...క్షేత్ర స్థాయిలో తప్పులను నియంత్రించే బాధ్యత కార్యనిర్వాహక వర్గానిదే**

**రాజ్యాంగబద్ధంగా పని చేస్తే ప్రభుత్వ మద్దతు ఉంటుంది...ప్రజల్లో చైతన్యం మెండుగా ఉంది.. తప్పు జరిగితే తిరగబడతారు జాగ్రత్త**


**సరికొత్త ఆంధ్రప్రదేశ్ కోసం సమన్వయంతో ముందుకు వెళ్దాం...జిల్లా కలెక్టర్ల సదస్సులో ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్**

**విజయవాడ/మంగళగిరి :** 'గత ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థల మూలాలు కదిలిపోయాయి. వ్యవస్థల్లోకి నిర్లక్ష్యం, నిర్లిప్తత ఆవహించింద'ని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చెప్పారు. పట్టాలు తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడానికే చాలా సమయం వెచ్చించాల్సి వస్తోందని వాపోయారు. శాఖాపరంగా సమీక్షలు చేస్తున్నప్పుడు గత ఐదేళ్లలో వ్యవస్థలు ఎంత దారుణంగా పని చేశాయో తెలుసుకొంటుంటే ఆశ్చర్యపోవడమే నా వంతవుతో%శీ%దన్నారు. ఈ పద్ధతి పూర్తిగా మారాలని, ప్రజల బాగు కోసం, రాష్ట్ర క్షేమం కోసం పనిచేసే విధానం అందరిలో రావాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ల సమావేశం బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన మొదలైంది. ఈ సదస్సులో శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రజల అభ్యున్నతి కోసం పాలసీలు చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంటే... దానిని అంతే సక్రమంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత కార్యనిర్వాహక వ్యవస్థగా కలెక్టర్లపైన ఉంటుంది. అప్పుడే ప్రజలకు మంచి పాలన, సుస్థిరమైన

అభివృద్ధి సమపాళ్లలో అందుతుంది. గత ఐదేళ్లుగా ఈ పద్ధతి పూర్తిగా పక్కన పెట్టేశారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా సాగిన అప్పటి పాలనను కలిసికట్టుగా ఎదుర్కోవాలనే గత ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లి వారి ఆశీర్వాదం పొందాం. గత ప్రభుత్వ హయాంలో మేము ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొనే ముందుకు వెళ్లాం. అప్పటి పాలకులు చట్టాలు, నిబంధనలు పట్టించుకోలేదు. కళ్ల ముందే తప్పు జరుగుతున్నా స్పందించలేదు రాజ్యాంగ విరుద్ధ నిర్ణయాలను నియంత్రించే శక్తి ఉన్న బ్యూరోక్రసీ కూడా నిస్సహాయంగా ఉండటం చూసి బాధ కలిగించింది. ఇంతమంది బ్యూరోక్రాట్లకు అప్పట్లో జరిగిన అన్యాయాలను ఎదిరించే ధైర్యం లేకపోయింది. ఆ నిస్సహాయత నుంచే మేం రోడ్ల మీదకు వచ్చి ప్రజల తరఫున పోరాడాం. సినిమా టికెట్ల దగ్గర నుంచి ఇసుక వరకు, మద్యం అమ్మకాల దగ్గర నుంచి సహజ వనరుల దోపిడీ వరకు కళ్లముందే తప్పు జరుగుతున్నా అప్పట్లో ఎవరూ స్పందించలేదు. కష్టపడి సివిల్స్ పాసై ముస్సోరిలో ఐఏఎస్, హైదరాబాద్ లో ఐపీఎస్ శిక్షణ పొంది, పాలనలో నిష్ణాతులుగా బయటకు వచ్చే అధికారులు గత ప్రభుత్వంలో ఏం జరిగినా మౌనంగా ఉండిపోవడం చూసి ఆశ్చర్యమేసేది. సిరియా, శ్రీలంక వంటి దేశాల్లో పాలకులు విఫలమైనా కార్యనిర్వాహక వ్యవస్థ బలంగా నిలబడి పరిస్థితిని చక్కదిద్దింది. గత ప్రభుత్వ పాలకులు చేసిన ఎన్నో ఆకృత్యాలకు ప్రజలు బలయ్యారు. ఇప్పుడు కుప్పలుతెప్పలుగా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు చూస్తుంటే బాధేస్తోంది.



జీతభత్యాలు లేక ఉద్యోగులు, సిబ్బంది బాధపడ్డారు. ప్రజలకు అన్ని విషయాల్లోనూ బాధలు ఎక్కువయ్యాయి. సత్యసాయి జిల్లాలో వాటర్ స్కీమ్ లో పని చేసే క్షేత్ర స్థాయి సిబ్బందికి వేతనాలు నెలల తరబడి అందలేదని నా దృష్టికి వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాం. అలాంటి సమస్యలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. వాటిని పరిష్కరించేందుకు కార్యనిర్వాహక వ్యవస్థ బలంగా పనిచేయాలి. అప్పుడే అన్ని వర్గాలకు సరైన మేలు జరుగుతుంది. ప్రజలలో ఇప్పుడు బలమైన చైతన్యం ఉంది. ఏ తప్పు జరిగినా వారు తిరగబడతారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సీరియస్ గా పని చేయాలి. నిర్లక్ష్యాన్ని వీడాలి. మూడు చెక్ పోస్టులు పెట్టినా స్మగ్లింగ్ జరుగుతోంది. కాకినాడ పోర్టులో ఇటీవల నేను పర్యటించినప్పుడు అక్కడ జరుగుతున్న బియ్యం స్మగ్లింగ్ పరిస్థితి చూసి షాక్ అయ్యాను. నేను పర్యటించక ముందు చాలాసార్లు గౌరవ పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పర్యటించి స్మగ్లింగ్ నిరోధం కోసం సూచనలు చేశారు. మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేయించారు. అయినప్పటికీ నేను వెళ్లి స్వయంగా పరిశీలించిన సందర్భంగా ఎన్నో అవకతవకలు, స్మగ్లింగ్ కార్యకలాపాలు యధేచ్ఛగా జరగడం చూసి వ్యవస్థలు ఎలా పనిచేస్తున్నాయో అర్ధమైంది. పాలకులు చెబుతున్న విషయాలను బ్యూరోక్రాట్లు పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. అక్కడున్న కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాల్సిన బాధ్యత ఉంది.

**స్మగ్లింగ్ నిరోధించకపోతే...** కేవలం బియ్యం స్మగ్లింగ్ కోసం మాత్రమే నేను ఆ రోజు మాట్లాడలేదు. స్మగ్లింగ్ వంటి కార్యకలాపాలు నిరోధించలేకపోతే దేశానికి హాని కలిగించే తీవ్రవాద మూకలు, పేలుడు పదార్థాలు సులభంగా దేశంలోకి రావడానికి ఆస్కారం ఉంది. 2008లో కసబ్ లాంటి తీవ్రవాదులు ముంబై పోర్టు నుంచి దేశంలోకి వచ్చి 300 మంది ప్రాణాలు బలిగొన్నారు. కాకినాడ పోర్టు భద్రంగా లేకపోతే అలాంటివి జరగవు అని గ్యారెంటీ ఏంటి..? కేవలం అక్రమ బియ్యం నిరోధం పైనే కాకుండా రాబోయే విపత్తులను కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

**ఏపీ సివిల్ సర్వీస్ అధికారులు నాడు–నేడు..** నేను చెప్పేది ఒక్కటే రాష్ట్రం కోసం, ప్రజల కోసం సమన్వయంతో పని చేయాల్సిన సమయం ఇది. మీరు మరింత జాగ్రత్తగా పని చేయాలి. గౌరవ ముఖ్యమంత్రి ఉచిత ఇసుక విధానం మీద చాలాసార్లు సమీక్షలు చేసి పలు సూచనలు చేశారు. నేను కూడా పలు శాఖలపై వాటి పని తీరుపై ప్రభుత్వ విధానాలను బ్యూరోక్రాట్లకు తెలియజేస్తున్నాను. వ్యవస్థల్లో చాలా నిర్లక్ష్యం పేరుకుపోయింది. దీన్ని పూర్తిగా తొలగించాలి. ప్రజలు మా నుంచి చాలా ఆశిస్తున్నారు. దానిని మీ సహకారం లేకుండా మేము చేరుకోలేమని భావిస్తున్నాం. గతంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ అధికారులంటే దేశం మొత్తానికి ఒక బ్రాండ్ అంబాసిడర్ గా ఉండేవారని, ఇటీవల ఢిల్లీ పర్యటనలో కూడా కొందరు పెద్దలు చెప్పడం నాకు గుర్తు ఉంది. గత ఐదేళ్లలో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సివిల్ సర్వీస్ అధికారులు ఎలా ఉండకూడదో ఆంధ్ర అధికారులను చూపిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోండి. మీరు ప్రజలకు మంచి చేస్తే మా నుంచి పూర్తి సహకారం ఉంటుంది. మీ ఆలోచనలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేవి అయితే మేము వాటిని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను మీ పర్యవేక్షణలోనే తీసుకుంటాం. ఒకప్పుడు సైబరాబాద్ ప్రాంతం రాళ్లురప్పలుగా ఉండేది. ఆ రాళ్లురప్పల్లోనే భవిష్యత్తును చూపిన గొప్ప నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. ఆయన నాయకత్వంలో, మార్గదర్శకంలో మనమంతా పనిచేయడం అదృష్టంగా భావించాలి. రాష్ట్ర భవిష్యత్తు మీద ఆయనకున్న విజన్ అద్భుతం. దానికి అనుగుణంగా మనం ముందుకు వెళ్తే రాష్ట్రం కచ్చితంగా అభివృద్ధి ఆంధ్రగా మారుతుంది. మీ చేతిలో అతి పెద్ద జిల్లా వ్యవస్థలున్నాయి. వాటిని ప్రజల కోసం, పాలసీలను వారికి అందించడం కోసం బలంగా పని చేయించే బాధ్యత మీ మీద ఉంది. దాన్ని పటిష్టంగా అమలు చేసేలా చూడండి. అంతా కలిసి వ్యవస్థలను బలోపేతం చేద్దాం. సరికొత్త ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకు సమష్టిగా ముందడుగు వేద్దాం" అన్నారు.

## జిల్లా నుండీ అరుణాచలం కు వెళ్లే భక్తులకు అన్ని

# జాగ్రత్తలు తీసుకోవాలి

**పుట్టపర్తి రూరల్:** తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణమలై అరుణాచలేశ్వర దేవాలయంలో ఈనెల 13 వ తేదీ " మహా దీపం ", గిరిప్రదక్షిణ (గిరి వలం) కార్యక్రమాలు నిర్వహించనున్నారనీ, సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా నుండి అక్కడికి వెళ్లే భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పాటించవలసిన సూచనలు.. ఆంధ్రప్రదేశ్ నుండి కూడా ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున అక్కడ ఇబ్బందులు ఎదుర్కోకుండా, సహాయం కోసం తిరువణ్ణమలై పోలీసులు కొన్ని సూచనలు చేశారు తిరుపతి, చిత్తూరు రహదారుల నుండీ వెళ్లే ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల కోసం వెల్లూరు రోడ్డులోని తాయి ముగాంబికనగర్ , తిరువణ్ణమలై బైపాస్ రోడ్డు సమీపంలోని %ూనొ% నగర్ లలో 2 తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్లు. అదేవిధంగా వెల్లురు రోడ్డులో 13 తాత్కాలిక కారు పార్కింగ్ లను ఏర్పాటు



చేశారనీ నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాలలోనే ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు, కార్లు నిలపాలి. ఈ రెండు ప్రాంతాల నుండీ కూడా దేవస్థానానికి భక్తులు వెళ్లేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. పార్కింగు స్థలాలు, రూట్లు కోసం తిరువణ్ణమలై జిల్లా పోలీస్ నంబర్ 9363622330 కు hallo అని పంపితే రూట్ మ్యాప్ లింక్స్ కూడా పంపనున్నారు భక్తులకు ప్రత్యేక మనవి : ట్రాఫిక్ సూచనలు పాటించవలసిన నిబంధనలు. రోడ్డు పక్కన ఎలాంటి వాహనాలు పార్కు చేయకూడదు.